


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను


విశాఖపట్నం, శనివారం 19-03-2022 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 152 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## ఏపీలో గ్రూప్స్ పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్




అమరావతి: గ్రూప్స్ పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ సిగ్నల్ లభించింది. జాబ్ క్యాలండర్ పోస్టులకంటే అదనంగా భర్తీకి అనుమతి ఇచ్చారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి. దీంతో గ్రూప్ 1, గ్రూప్ 2 పోస్టుల భర్తీకి మార్గం సుగమమైంది. గ్రూప్ 1 కేటగిరీ కింద 110 పోస్టులు, గ్రూప్-2 కేటగిరీ కింద 182 పోస్టులకు అనుమతి లభించింది. దీంతో ఏపీపీఎస్సీ త్వరలో నోటిఫికేషన్లు జారీ చేయనుంది. డిప్యూటీ కలెక్టర్లు, ఆర్టీవో, సీటీవో, డిఎస్పీ, డి ఎఫ్ ఓ, మున్సిపల్ కమిషనర్, ఎంపిడివో పోస్టుల భర్తీకి, ఇక గ్రూప్-2 లో డిప్యూటీ తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్ లు, మున్సిపల్ కమిషనర్ లు, ట్రెజరీ అధికారులు తదితర ఖాళీల భర్తీకి సీఎం వైఎస్ జగన్ అనుమతి ఇచ్చారు.

## ఏపీలో టెన్త్ పరీక్షల కొత్త షెడ్యూల్



హైదరాబాద్: పదవ తరగతి పరీక్షల షెడ్యూల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. కొత్త షెడ్యూల్‌ను పాఠశాల విద్య డైరెక్టరేట్ కార్యాలయం శుక్రవారం విడుదల చేసింది. షెడ్యూల్ ప్రకారం.. టెన్త్ పరీక్షలు ఏప్రిల్ 27 నుంచి మే 9వ తేదీ వరకు జరుగనున్నాయి. కాగా, ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకూ పరీక్ష ఉంటుందని ఎస్సెస్సీ పరీక్షల విభాగం తెలిపింది.

**కొత్త షెడ్యూల్**

ఏప్రిల్ 27.. ఫస్ట్ లాంగ్వేజ్,
ఏప్రిల్ 28..సెకండ్ లాంగ్వేజ్,
ఏప్రిల్29.. ఆంగ్లం,
మే 2.. గణితం,
మే 4.. సైన్స్,
మే 5.. బయోలాజికల్ సైన్స్ ,
మే 6.. సోషల్,
మే 7.. ఓరియంటల్,
మే 9.. వోకేషనల్ పరీక్షలు.


## ఏపీ మీదగా ప్రత్యేక రైళ్లు...

విజయవాడ : దక్షిణ మధ్య రైల్వే గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని సికింద్రాబాద్- రామేశ్వరం సికింద్రాబాద్ వయా గుంటూరు డివిజన్ మీదుగా పలు రైళ్లు కేటాయించడం జరిగిందని రైల్వే డివిజన్ సీనియర్ డీసీఎం నరేంద్రవర్మ గురువారం వెల్లడించారు.

సికింద్రాబాద్-రామేశ్వరం (07685) ప్రత్యేక రైలు మార్చి 22, 29, ఏప్రిల్ 5, 12, 19, 26, మే 3, 10, 17, 24, 31, జూన్ 7, 14, 21, 28, జూలై 5, 12, 19, 26 తేదీలలో

తరువాయి 2లో..

## రికార్డులు తిరగరాసిన విశాఖ స్టీల్‌ప్లాంట్





ఉక్కునగరం (గాజువాక)/విశాఖపట్నం: విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తుల అమ్మకాల్లో ఆల్ టైమ్ రికార్డు సాధించింది. స్టీల్‌ప్లాంట్ 2018-19లో అత్యధికంగా 49,11,194 మెట్రిక్ టన్నుల ఉత్పత్తుల్ని అమ్మి అప్పట్లో రికార్డు సృష్టించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మార్చి 17 నాటికే ఆ రికార్డును అధిగమించి అత్యధిక అమ్మకాలు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 2 వారాలు ముందుగానే పాత రికార్డును అధిగమించడం విశేషం. ఈ సందర్భంగా యాజమాన్యం ఉద్యోగులను అభినందించింది.

## చంద్రబాబుది శవరాజకీయం

- అంత్యక్రియలకు అడ్డుతగులుతున్న పచ్చ బ్యాచ్
- సచివాలయవ్యవస్థపై దేశవ్యాప్తంగా ప్రశంసలు
- రికార్డు స్థాయిలో 3.52 కోట్ల వినతులు పరిష్కారం
- రూ 32,909 కోట్లతో జగనన్న కోలనీల్లో మౌళిక వసతులు
- కార్యకర్తలకు అండగా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి

అమరావతి (విజయభాను న్యూస్) :

అనారోగ్యం, వృద్ధాప్య కారణాలతో ఎవరు చనిపోయినా చంద్రబాబు అక్కడ రాబందులా వాలిపోయి శవరాజకీయాలు చేస్తున్నాడని అప్పటికే విషాదంలో ఉన్న వారిని మరింత క్షోభకు గురి చేస్తున్నారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి దుయ్యబట్టారు. శుక్రవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. కొన్ని చోట్ల బాబు వెళ్ళేదాకా అంత్యక్రియలు జరగకుండా అక్కడి పచ్చ బ్యాచ్ అడ్డుకుంటోందని అన్నారు. చావులను సైతం వివాదం చేసి తన రాజకీయ లబ్ధికోసం వాడుకునే దివాళాకోరు రాజకీయం కేవలం చంద్రబాబుకే తగునని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయాల వ్యవస్థను నీతి అయోగ్ సహా అన్ని రాష్ట్రాలు ప్రశంసిస్తున్నాయని అన్నారు. గ్రామస్థాయిలోనే అన్నిరకాల ప్రభుత్వ సేవలు అందేలా రాష్ట్రంలో మెత్తం 15,004 సచివాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామ, వార్డు సచివాలయాల్లో 34 ప్రభుత్వ శాఖలకు సంబంధించి ఎకంగా 543 సేవలు అందుతున్నాయని అన్నారు సచివాలయాలు ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 3.52 కోట్ల వినతులు పరిష్కరించబడడం గొప్ప విషయమని, ఇది ప్రభుత్వ పనితీరు, చిత్తశుద్ధికి అద్దం పడుతోందని అన్నారు .రాష్ట్రవ్యాప్తంగా 17,005 కాలనీల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదలకు ఇళ్లు నిర్మిస్తోందని, రూ25వేల కోట్ల విలువైన 71811 ఎకరాల్లో ఇల్ల నిర్మాణం యజ్ఞంలా సాగుతోందని



అన్నారు. ఈ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం రూ.32,909 కోట్లు వెచ్చిస్తోందని అన్నారు. నిర్మాణాలు పూర్తయితే ఒక్కొక్కరికి రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల విలువైన ఆస్తి సమకూరుతుందని ప్రతి పేదవాడు లక్షాధికారి అవుతాడని అన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయానికి శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావడం జరిగిందని, రోజంతా వారి సమస్యలు తెలుసుకోవడం జరిగిందని అన్నారు. ప్రతి కార్యకర్తకూ పార్టీ అండగా ఉంటుందని, వారి సమస్యలను పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చారు.

## రాష్ట్రంలో ఏ వర్గానికీ రక్షణ లేదు

### తెదేపా అధినేత చంద్రబాబు



అమరావతి : కృష్ణా జిల్లా మచిలీపట్నంలో విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్‌గా పనిచేసిన నాగలక్ష్మి ఆత్మహత్య ఉదంతంతో రాష్ట్రంలో ఏ వర్గానికీ రక్షణ లేదని మరోసారి రుజువైందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. అధికార పార్టీ వ్యక్తి వేధిస్తున్నాడని నాగలక్ష్మి ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించకపోవడం దారుణమని మండిపడ్డారు. స్పందన కార్యక్రమంలో ఓ మహిళ స్వయంగా ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదుపైనే చర్యలు తీసుకోని ఈ వ్యవస్థను ఏమనాలని

తరువాయి 2లో..

## అప్పన్నకు పెళ్లి కుదిరే

- సంబరంగా సాగిన అప్పన్న పెళ్లి చూపులు
- సింహాద్రి నాధునికి ఘనంగా వసతోత్సవం

సింహాచలం (విజయభాను న్యూస్) : చందనం లో కొలువై ఉన్న శ్రీ సింహాద్రి నాథుడు రెండేళ్ల తరువాత శుక్రవారం కొండదిగి సింహాచలం గ్రామంలో పర్యటించారు. తన సోదరి పైడితల్లి అమ్మవారి ఆలయానికి వెళ్ళి తన పిల్ల నివ్వమని పెళ్ళాడతానని" అడిగారు. అందుకు ఆడ పెళ్లి వారు మహదానందం తో అంగీకరించి ఆతిథ్యం అందించారు. పుష్కరిణీ వేదికపై స్తానాచార్యులు టి పి రాజ గోపాల్ పెళ్లి పెద్దగా ఆలయ హవల్దార్లు గోపాల్, సూర్య నారాయణాచార్యులు , ఇంఛార్జి ప్రధాన అర్చకులు రమణమూర్తి ,అర్చక స్వాములు కరి సీతా రామాచార్యులు శ్రీకాంత్, తదితరులంతా ఊయల పై ఆశీనులైన (వరునికి )స్వామి




తరువాయి 2లో..

## వార్డు డెవలప్మెంట్ ప్లాన్ ద్వారా అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం...

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వార్డు డెవలప్మెంట్ ప్లాన్ ద్వారా అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని జీవీఎంసీ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పెర్కొన్నారు. ఈ మేరకు ఉత్తర నియోజకవర్గం పరిధి 47 వ వార్డు కప్పరాడ వద్ద 17 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, నెడ్ క్యాప్ చైర్మన్ కెకె.రాజు శంకుస్థాపన చేశారు. అందుకు సంబంధించి రాంజీ ఎస్టేట్ వద్ద నూతన కల్వర్ట్ పనులు, కప్పరాడ వద్ద సామాజిక భవనం మరామత్తులు, చంద్రగిరి నగర్ కొండవాలు ప్రాంతాల్లో రహదారులు మెట్ల మార్గం పనులు చేపట్టడం జరుగుతుందని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి వెల్లడించారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె.రాజు మాట్లాడుతూ గ్రేటర్ విశాఖ గ్రేటర్ ఎన్నికల్లో ప్రజలు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి

తరువాయి 2లో..





# తేనెటీగల దాడిలో వ్యక్తికి గాయాలు

కొయ్యూరు : కొయ్యూరు మండల కేంద్రంలో రాజేంద్రపాలెం జంక్షన్ సమీపంలోని తేనెటీగల దాడి చేసి పలువురిని గాయపర్చాయి. నేమాని సత్యనారాయణ అనే వ్యక్తని తేనెటీగలు తీవ్రంగా కుట్టడంతో 108వాహనం ద్వారా రాజేంద్రపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందించారు. ఇంతే కాగ మరో పదిమందిపై తేనెటీగలు దాడి చేయడంలో గాయాలు పాలై చికిత్స పొందుతున్నారు. గమనించిన పలువురు చుట్టూ ప్రక్కల ఉన్నవారు పరుగులు తీసారు.

# మెడికల్ క్యాంపు కోసం ప్రచారం



కొయ్యూరు : అల్లూరి యువ గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో నర్సీపట్నం ఉమానారాయణ పిల్లల ఆసుపత్రి వైద్యులు పుల్లేటికుర్తి మల్లికార్జునరావు సౌజన్యంతో ఈ నెల 22వ తేదీ మంగళవారం కొయ్యూరు మండలం డౌనూరు గ్రామంలో జరుగు ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించనున్నారు. ఈ మేరకు అల్లూరి యువ గిరిజన సేవా సంఘం అధ్యక్షులు టి.మల్లేష్ ఆధర్యంలో గ్రామాల్లో విస్తృతంగా వైద్య శిబిరం కోసం ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం డౌనూరు సంతలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ చిట్టింపాడు, గదబపాలెం, డౌనూరు, మూలపేట పంచాయతీ ప్రజలు ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్న పిల్లలకు, పెద్దవాళ్లకు కూడా ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేస్తారన్నారు. 22వ తేదీ మధ్యాహ్నం 2గంటల నుండి 5 గంటల వరకు వైద్య శిబిరం జరుగుతుందని చెప్పారు.

# ఈ నెల 28, 29 తేదీల్లో దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి




కొయ్యూరు : ప్రభుత్వ రంగ సంస్థలను నమ్మకానికి వ్యతిరేకంగా లేబర్ కోడ్ చట్టాలు రద్దు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉపాధి కూలీ రోజుకి ఆరు వందల రూపాయలు ఇవ్వాలని, అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల మార్చి 28, 29 తేదీల్లో దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కొయ్యురు మండలం డౌనూరు సంతలో సీఐటీయూ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వై.అప్పలనాయుడు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా విధానాల వలన గిరిజనులు పండించే పంటలకు గిట్టుబాటు ధర లేదన్నారు. ప్రస్తుతం గిరిజనులు పండించిన పసుపు రేటు పెట్టిన పెట్టుబడి కంటే ఖర్చులు పెరిగి నష్టపోయామని గిరిజనులు చెబుతున్నారన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని చట్టాలు చెబుతున్నప్పటికీ అమలు చేయలేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటి సామాన్యులకు అందటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పి.బంజ్జన్న, చిట్టిబాబు, చంటిబాబు, కృష్ణ, కొండ బాబు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీలక్ష్మి జయంతి వేడుకలు



మధురవాడ : కొమ్మాది అన్నంరాజు నగర్ లో వేంచేసియున్న అష్టలక్ష్మి ఆలయంలో శుక్రవారం శ్రీలక్ష్మి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మహా విశాఖ 6వార్డు పరిధిలోగల అష్టలక్ష్మి ఆలయం లో ప్రధాన అర్చకులు శ్రీధర్ స్వామీజీ ఆధ్వర్యంలో తెల్లవారుజాము సుప్రభాత సేవతో ప్రారంభమై, వివిధ రకాల అభిషేకాలు అనంతరం ప్రత్యేక పూజలు తో పాటు శ్రీలక్ష్మి నారాయణస్వామి కి విశేష పంచామృత అభిషేకం నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం 6:00 గ గంటల నుండి మహిళలచే సామూహిక కుంకుమార్చనలు మరియు అష్టలక్ష్మి అమ్మవార్లను ఒకే సింహాసనంపై ఉంచి సహస్ర దీపాలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త అన్నంరాజ దంపతులు, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ల్యాండ్ జీవో నెంబరు ముప్పై ఆరు ను రద్దు చేయాలని సీపీఐ పార్టీ ఇంటింటికీ ప్రచారం




ములగాడ :(విజయభాను న్యూస్ ): జీవీఎంసీ యాభై తొమ్మిది వ వార్డు పరిధిలో కొత్త నక్కవానిపాలెం చైతన్యనగర్ ఏరియాలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో చెత్త పొన్ను కట్టవద్దు అర్బన్ల్యాండ్ జీవో నెంబరు ముప్పై ఆరు ను రద్దు చేయాలని శుక్రవారం సీపీఐ పార్టీ ఇంటింటికీ ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ విశాఖ నగర సహాయ కార్యదర్శి కాంద్రేగుల సత్య ఆంజనేయ మాట్లాడుతూ పేద ప్రజలపై అత్యధికముగా పన్నుల భారాలు మోపడం అన్యాయమని,చెత్త పన్నులు కట్టలేదని పెన్షన్లు కటింగ్ చేయడమూ దుర్మార్గమని హెచ్చరించార. తక్షణమే చెత్త పన్నును అర్బన్ల్యాండ్ జీవో నెంబర్ ముప్పై ఆరు జీ ఓ ను రద్దు చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయటానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో విశాఖ నగర కార్యవర్గ సభ్యులు గుడాల రాంబాబు నూనెల సూరిబాబు గండి అప్పారావు లక్ష్మి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# అప్పన్నకు పెళ్లి కుదిరే

వారికి ప్రత్యేక సేవలు చేసి వేదమంత్రాలతో పెళ్లి ముచ్చట్లు గొలిపారు. వచ్చే నెల ఏప్రిల్ 12 న కళ్యాణం జరపాలని పెద్దలు నిర్ణయించారు.దీంతో భక్తులు అంతా ఆనందం తో పరవశించారు. ఒకరి పై ఒకరు రంగులు పూసుకుని కేరింతలు కొట్టారు. ఊరంతా పెళ్లి కొడుకుని చూసేందుకు ఉత్సాహం చూపగా ఆయనే స్వయంగా పురవీధుల్లో విహరించి, భక్తుల నీరాజనాలు అందుకుని అనుగ్రహించారు.వాడల్లోకి వచ్చిన స్వామి అమ్మవార్లను కనులారా దర్శించి , ముందూ వెనకా భక్తులు స్వామి తో సాగారు.అర్చకులు పండితులు అయ్యవార్ల ముందు నారాయణ నారాయణా అంటూ పారాయణ చేశారు. మొదటి వీధిలో ఉప ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాసా చార్యుల దంపతులు భగవంతునికి సాష్టాంగ మొనర్చి భక్తులకు, భాగవతులకు గోష్ఠి చేశారు. దేవస్థానం కార్యాలయం వద్ద ఆనవాయితీగా ఆలయ ఉద్యోగులు తరపున పెట్రోల్ బంక్ ఉద్యోగులు స్వామివారికి స్వాగతం పలికి బాధ్యత గా వున్నారు. అనంతరం స్వామి వారు మెట్ల మార్గంలో ఆలయానికి చేరగా.. అలసిన స్వామికి తిరుమంజనం (స్నానం ) చేయించి అర్చక స్వాములు భక్తితో ఆకలి తీర్చారు.

## రాష్ట్రంలో ఏ వర్గానికీ రక్షణ లేదు తెదేపా అధినేత చంద్రబాబు

ఆయన నిలదీశారు. ప్రజల ప్రాణాలు, బాధితుల వేదనల కంటే రాజకీయ ప్రయోజనాలే పోలీసులకు ప్రాధాన్యాంశంగా మారిందని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగలక్ష్మి ఆత్మహత్యకు కారణమైన వారందరినీ కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## వార్డు డెవలప్మెంట్ ప్లాన్ ద్వారా అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం...

నాయకత్వాన్ని సమర్థిస్తూ ఎన్నికల్లో జీవీఎంసీ మేయర్ పీఠాన్ని అందించిన విశాఖ ప్రజలకు నగరంలో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు శ్రమించిన రాజ్యసభ సభ్యులు వి. విజయసాయిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రేటర్ లో కార్పొరేషన్ ఏర్పడి ఏడాది గడుస్తున్న నేపథ్యంలో విశాఖ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వార్డుల వారీగా భౌగోళిక పరిస్థితులను అధ్యయనం చేసి వార్డు డెవలప్మెంట్ ప్లాన్ రూపొందించి ప్రతి వార్డు లో కోటి ఏభై లక్షలు వ్యయంతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా కొండవాలు ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపరుస్తూ నియోజకవర్గం పరిధి ఆయా ప్రాంతాల్లో ఉన్న సుమారు 40 సామాజిక భవనాల ఆధునీకరణ పనులు చేపడుతున్నామన్నారు. అంతకుముందు కార్యక్రమంలో పాల్గొన్న జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, నెడ్ క్యాప్ చైర్మన్ కెకె.రాజు కూడలి వద్ద నున్న బాబు జగజ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాలనీలో ఉన్న శ్రీ గౌరీ పరమేశ్వర ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్, జీవీఎంసీ జోన్ - కమిషనర్ మల్లయ్య నాయుడు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్, జీవీఎంసీ ఈ .ఈ శ్రీనివాస రావు, వార్డు కార్పొరేటర్ కంటి పాము కామేశ్వరి సచివాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# ఏపీ మీదగా ప్రత్యేక రైళ్లు...

నడుస్తుంది. రామేశ్వరం--సికింద్రాబాద్ (07686) ప్రత్యేకరైలు మార్చి 24, 31, ఏప్రిల్ 7, 14, 21, 28, మే 5, 12, 29, 26, జూన్ నెలలో 2, 9, 16, 23, 30, జూలై 7, 14, 21, 28 తేదీలలో నడుస్తుందని తెలిపారు. వెయిటింగ్ లిస్ట్ ప్రయాణికుల రద్దీని తగ్గించే చర్యల్లో భాగంగా గుంటూరు-విశాఖపట్నం మధ్య నడిచే సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైలుకు తాత్కాలికంగా అదనపు ఏసీ చైర్ కార్ కోచ్‌ను జత చేసి నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రకటించారు. గుంటూరు - విశాఖపట్నం (17239/17240) రైలు ఈ నెల 19 నుంచి ఏప్రిల్ 2 వరకు అదనపు ఏసీ కోచ్‌తో నడవనున్నట్లు తెలిపారు.




*తిరుమల తిరుపతి దేవస్థానం పర్యవేక్షణలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక రుషికొండ శ్రీ వేంకటేశ్వర ఆలయంలో విష్ణు సహస్రనామాలు, లలితా సహస్రనామాన్ని అలా పిలుస్తున్న మహిళలు*

### చక్రాల పై చెన్నై టూ భువనేశ్వర్ వయా ముంబై వెన్నుముక సమస్యల పై అవగాహన కల్పిస్తూ

# "చైతన్య" రథం పై సాహసంగా సాగుతున్న జావేద్

### నగరంలో ఘన స్వాగతం

### రోడ్డు ప్రమాదాల వలన , సకాలంలో వైద్యం అందకే" అంగ వైకల్యం: జావేద్ మొహమ్మద్




విశాఖపట్నం (విజయభాను న్యూస్) ఎవరో చేసిన యాక్సిడెంట్ వలన వెన్నుముక సంభందిత సమస్య తో నడుం నుంచి చలనం కోల్పోయిన జావేద్ తన కష్టం ఇతరులకు రాకూడదనే సంకల్పంతో మొండిగా ముందుకు సాగుతున్నాడు. చెన్నై కు చెందిన జావేద్ " జావేద్ ఆన్ వీల్స్ " అనే నినాదం తో దేశ మంతా తిరుగుతూ వెన్నుముక ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తున్నారు.మార్చి 8 న మొదలైన పయనం చెన్నై నుంచి ముంబయ్ నాగపూర్, భోపాల్ , ఔరంగా బాద్ మీదుగా సాగుతూ శుక్రవారం విశాఖ కు చేరుకుంది.అత్యంత కష్టమైనప్పటికి కార్ డ్రైవ్ చేస్తూ తన సోదరులను వెంట బెట్టుకుని ఊరూరా తిరుగుతూ ప్రమాదాల భారిన పడిన వారికి తక్షణ సురక్షిత సహాయం అందించాలని అర్థిస్తున్నరు.అవగాహన కల్పిస్తున్నారు.జావేద్ బృందానికి విశాఖ కి చెందిన ఎబిలిటీ పీపుల్ అనే సంస్థ ఫౌండర్ దిలీప్ పాత్రో ఘన స్వాగతం పలికారు. కింగ్ జార్జ్ ఆసుపత్రి ఆర్థో విభాగం ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు.సూపరింటెండెంట్ డా మైథిలి మాట్లాడుతూ జావేద్ సాహసాన్ని కొనియాడారు.జిల్లా రూరల్ ఎస్పీ బి కృష్ణారావు ఐ పి ఎస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వలన జరుగుతున్న నష్టాలను వివరించారు. ప్రధానంగా జావేద్ మాట్లాడుతూ తనకు యాక్సిడెంట్ జరిగాక సకాలంలో సరియైన ప్రథమ చికిత్స అందక, ప్రమాదం పెరిగిందని తెలిపారు.పదేళ్లుగా చక్రాల కుర్చీ నుంచే జీవితాన్నీ స్ఫూర్తి వంతంగా నడిపిస్తున్నానన్నారు. యాక్సిడెంట్స్ స్థలం నుంచి సక్రమంగా పేషంట్ ను తరలించక పోవటం, రాంగ్ హ్యాండ్లింగ్ చేయటం వలన వెన్నుముక సమస్య మరింత జటిలం అవుతుందని ఆయన అన్నారు.అందుకోసం ప్రజల్లో చైతన్యం కలిగించాలని జిల్లాలు,రాష్ట్రాలు దాటి అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ జర్నీలో తన ఆత్మ విశ్వాసం బాగా పెరిగిందని, అలాగే ప్రతి చోట అపూర్వ ఆదరణ అందిస్తున్నారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.విశాఖ నుంచి భువనేశ్వర్, కలకత్తా వెళతానని వివరించారు.కార్యక్రమంలో కే జి హెచ్ ఆర్థో ప్రొఫెసర్ ఎల్ లోకనాధరావు, డా శ్యామ్ పేరి, డా అనిల్ దేవర, తదితరులు మాట్లాడారు. వెల్ ఓ ఫౌండేషన్ ఫౌండర్ డా అవంతి మోకిరెడ్డి కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఆశాదీప్ ఫౌండేషన్ స్వరూప్, పి ఎం కే రావు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ అనుగ్రహం కోసమే చండీయాగం

## - డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేట( విజయభాను న్యూస్) : ప్రజలంతా ఆయురారోగ్య ఐశ్వర్యాలతో జీవించాలని.. ఆపదలు తొలగిపోవాలనీ.. శత్రువులపై విజయం సాధించాలనీ.. నిర్వహించే క్రతువే చండీయాగమని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. నేటి సమాజంలో నెలకొని ఉన్న వివిధ ఉపద్రవాలకు పరిష్కారం దిశగా యజ్ఞయాగాదులు ఎంతో ఉపకరిస్తాయని, అమ్మ అనుగ్రహం అంతా పొందాలని చెప్పారు. నరసన్నపేట మండలం సత్యవరం అగ్రహారంలో ఈనెల 9వ తేదీ నుండి చేపడుతున్న శ్రీ చండీ సహిత మహారుద్ర యాగంలో భాగంగా శుక్రవారం ఆయన అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని, ఇంతటి సత్కార్యాన్ని తలపెట్టిన సత్యగ్రహారం మారుతి ఉత్సవ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళీధర్, పోలాకి ఎంపీపీ ప్రతినిధి ముద్దాడ బైరాగి నాయుడు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు చింతు రామారావు, సుడా చైర్మన్ కోరాడ ఆశాలత చంద్రభూషణ్ గుప్తా, పొందర కార్పొరేషన్ అధ్యక్షురాలు రాజాపు హైమావతి అప్పన్న, నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్రావు, ఎంపీటీసీ సభ్యులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య వైద్య రంగాలకు సీఎం జగన్ పెద్దపీట

## - వైద్య సిబ్బంది సేవలకు బెస్ట్ అవార్డుల పంట
## - అభినందన సభలో ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు
## - దేవరాపల్లిలో అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం




దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : విద్య వైద్య రంగాలకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఆ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు అన్నారు. కరోనా సమయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన వ్యాధి నిరోధక టీకాలు వేసి ఉత్తమ సేవలు అందించిన దేవరాపల్లి, వేచలం పి హెచ్ సి లకు ఐదుగురు వైద్య సిబ్బందికి ప్రభుత్వ ఉత్తమ పురస్కారం అవార్డులు దక్కాయి. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన అభినందన సభలో ఆయన పాల్గొని అవార్డు గ్రహీతలను శాలువాలతో సత్కరించి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బూడి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కరోనా మహమ్మారి అతలాకుతలం చేసిన నేపథ్యంలో వైద్య సిబ్బంది అందించిన సేవలు ప్రశంసనీయ మన్నారు. అందులో భాగంగా బెస్ట్ వ్యాధి నిరోధక టీకాలు వేయడంలో దేవరాపల్లి, వేచలం పీ హెచ్ సి వైద్య సిబ్బంది తమ ప్రతిభను కనబరిచారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీరిని గుర్తించి ఉత్తమ పురస్కారం అవార్డును ప్రకటించడం శుభసూచకం అన్నారు. అదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేసి ప్రజలకు సేవలు అందించాలన్నారు. అవార్డులు పొందిన వారిలో దేవరాపల్లి పీహెచ్సీకి చెందిన ఏ ఎన్ ఎం షేక్ ముంతాజ్ బేగం (బెస్ట్ వ్యాక్సినేషన్ అవార్డు గ్రహీత ) జి లక్ష్మి ఆశ వర్కర్ (సమ్మెద ) జి లక్ష్మి ఆశ వర్కర్ (తెనుగుపూడి ) బెస్ట్ వ్యాక్సినేషన్ సహాయకుల అవార్డు దక్కించుకున్నారు. వేచలం పీహెచ్సీ పరిధిలో బి. కింతాడ ఏఎన్ఎం ఆ రమాదేవి (బెస్ట్ వాక్సినేషన్ అవార్డు గ్రహీత ) జి. రవణమ్మ ఆశ వర్కర్ (కలిగొట్ల) జి వెంకట లక్ష్మి ఆశ కార్యకర్త (పెదనందిపల్లి) బెస్ట్ సహాయకులుగా అవార్డులు దక్కించుకున్నారు. వీరిని ఆయా పి.హెచ్.సి ల వైద్య సిబ్బంది ప్రజాప్రతినిధులు అధికారులు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కర్రావు, జడ్పిటిసి కర్రీ సత్యం, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మాలి బాబు, ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి, ఎస్ ఐ పి. సింహాచలం, దేవరాపల్లి, వేచలం వైద్యాధికారులు ఎస్. లలిత, బి. హారిక, మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు బూరె బాబురావు, ఉపాధిహామీ ఎపిఓ చంద్రకళ,హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు బి. చంద్రశేఖర్, కొరుప్రోలు శ్రీను, వైద్య సిబ్బంది అల్లు సత్యమూర్తి, రామలక్ష్మి, కే కే రత్నం తదితరులు పాల్గొన్నారు.




# గీతం విద్యార్థుల "హోలీ" సందడి



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్ ): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఫెస్టో క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలతో పండగ వాతావరణాన్ని తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరక్టర్ అమిత్ భద్ర మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి గీతంలో ప్రవేశాలు పొందిన విద్యార్థులతో గీతం మినీ ఇండియాగా అవతరించిందన్నారు. పరస్పర మైత్రి, జాతీయ సమైఖ్యత రంగుల పండుగలో ఇమిడి ఉన్న సందేశం అన్నారు.

ఆనందకరమైన సమాజానికి మానవాళి కలసి ఉండాలని హోలీ పండుగా ప్రభోదిస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఎన్.ఎస్.ఎస్.కో-ఆర్డినేటర్ ఎ.శ్రీనివాస్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షేక్ షంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీసారా విక్రయాలపై తెలుగుదేశం పార్టీ పోరాటం


గొలుగొండ : కల్తీ సారా నిర్మూలన జై బ్రాండ్ విక్రయాలు నిషేధంపై పోరాటం చేసేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధమైందని గొలుగొండ మండల టీడీపీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. ఈ నెల 19, 20 తేదీల్లో రాష్ట్ర అధినాయకత్వం ఆదేశాలు మేరకు కల్తీ సారాను అరికట్టి బాధిత కుటుంబాలకు అండగా నిలిచేందుకు, బాధిత కుటుంబాలకు నష్టపరిహారం ప్రకటించాలని, దీనిపై అసెంబ్లీలో పోరాటం చేయగా ఎమ్మెల్యేలు పై సస్పెన్షన్ వేటు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ గొలుగొండ తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం ఉదయం 10 గంటలకు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. దీన్ని టీడీపీ నాయకులు, కార్యకర్తలు జయప్రదం చేయాలని కోరారు.

# వార్డ్ అభివృద్ధి నా ధ్యేయం




గాజువాక : (విజయభాను న్యూస్ ) : వార్డు అభివృద్దే నా ద్యేయమని 87వ వార్డు కార్పొరేటర్ బోండా జగన్ అన్నారు. ముందు గా వార్డు ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు ఎడాది పూర్తి అయిన సందర్భంగా ఆయనకి శు భాకాంక్షలు తెలియజేసారు. వడ్లపూడి టీడీపీ కార్యాలయం నందు శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమం లో ఆయన ముందు గా కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నా పై అభిమానం, నమ్మకం తో నన్ను కార్పొరేటర్ గా గెలిపించి ఎడాది పూర్తి అయిన సందర్భంగా ప్రతి ఒక్కరికి ఋణపడి ఉంటానని, వార్డు అభివృద్ధి చేయటమే ధ్యేయం అని, ఎవరికి ఎటువంటి ఆపద వచ్చిన నేను ముందుంటానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమం లో విజయరామరాజు, కళ్లేపల్లి శ్రీనివాస్, కర్రి కన్నారావు, డీవీ అప్పారావు,రాజేంద్ర, దానయ్య,అప్పలరాజు,నాగభూషణం, పరమానంద్,సింహాద్రి అప్పలనాయుడు,గండేపల్లి రాము, కణితి ఈశ్వే(రావు,గెద్దాడ అప్పారావు, శేఖర్,ప్రకాష్, భాస్కర్ రావు, రాజన్ రాజు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పూడిమడకలో ఘనంగా హోలీ సంబరాలు



అచ్యుతాపురం (విఅచ్యుతాపురం (విజయభాను న్యూస్ ) : మండలంలో పలు ప్రాంతాలలో హోలీ సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు . మత్స్యకార గ్రామమైన పూడిమడకలో యువకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ తీరంలో ఉత్సాహంగా డాన్సులు చేస్తూ ఆనందంగా గడిపి సముద్రంలో స్నానాలు చేసి హోలీ సంబరాలు జరుపుకున్నారు . అలాగే వలస కార్మికుల హోలీ సంబరాలలో సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము పాల్గొన్నారు .జయభాను న్యూస్ ) : మండలంలో పలు ప్రాంతాలలో హోలీ సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

# ప్రచారాలకు పరిమితమవుతున్న నవరత్నాలు...

### రాష్ట్రప్రభుత్వం విద్యా దీవెన, వసతి దీవెన చెల్లింపుల్లో మోసం.. పేదలకు అన్యాయం.. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



పాడేరు.(విజయభాను)రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నవరత్నాల పేరిట ప్రచార ఆర్భాటాలు చేస్తున్నారే తప్ప అమలులో నిజాయితీ లేదని లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి వాపోయారు. విద్యార్థులకు మెరుగైన విద్యను పొందేందుకు నిరుపేద విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వం విద్యా దీవెన,వసతి దీవెన కింద కోట్లాది రూపాయలు విడుదల చేసి వందల రూపాయలు మాత్రమే తల్లుల ఖాతాలో వేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. విచిత్రం ఏమిటంటే 17వ తేదీన విద్యదీవెన రాష్ట్ర ముఖ్యమంత్రి పేద విద్యార్థుల తల్లుల కతలో రూ.138, మరో తల్లి కతలో రూ 1175 ఈ విధంగా అనేకమంది కి ఫీజు చెల్లింపు జరిగినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు . నిరుపేద విద్యార్థులకు విద్యా దీవెన, వసతి దీవెన ఇస్తున్నానని ఆ తల్లులు నేరుగా కళాశాలలో ఫీజులు జమ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకొచ్చిన ఈ పథకం వల్ల లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో టిడిపి ప్రభుత్వం కార్పొరేట్ విద్య కోసం విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో ఉచిత విద్యను అందించే వారని వాటిని ఈ ప్రభుత్వం తొలగించి ప్రభుత్వ పాఠశాలలోని చేరాలనే ఆలోచనతో వాటిని తొలగించి ప్రభుత్వ పాఠశాలలో సీట్లు దొరకక డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులు అనేక మంది గిరిజన ప్రాంతంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు . జగనన్న పాలనలో పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ప్రచార ఆర్భాటాలతో నవరత్నాలు తీసుకొచ్చి ఇటువంటి మోసాలకు పాల్పడడం సరికాదని లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికార పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు, అధిష్టానం దృష్టిసారించి వీటి కారణాలను తెలుసుకోవాలని నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు నవరత్నాలు పటిష్టంగా పేదలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె మీడియా సమావేశంలో వెల్లడించారు.ఈ కార్యక్రమం టీడీపీ నాయకులు సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు

మాకవరపాలెం : ఆటో బోల్తా పడిన సంఘటనలో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. బయ్యవరం గ్రామంలో జరిగిన మావుళ్లమ్మ పండుగకు వచ్చిన ఇద్దరు మహిళలు శుక్రవారం ఉదయం ఆటోలో తిరుగు ప్రయాణమయ్యారు. అయితే కొండలఅగ్రహారం సమీపానికి వచ్చేసరికి ఆటో బోల్తా పడింది. దీంతో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

# హోప్ వే స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ ల పంపిణీ...




విశాఖపట్నం (విజయభాను న్యూస్ ) :

హోప్ వే సేవ సంస్థ ఆధ్వర్యంలో అంగర మరియు విశాఖపట్నంలో గత ఆరు సవత్సరాలుగా సామాజికంగా వెనకబడిన యువతులను, మహిళలను మరియు భర్తను కోల్పోయి నిస్సహాయస్థితిలో ఉన్నవారిని గుర్తించి, వారికి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులు నిర్వహించి కోర్సు పూర్తిచేసిన వారికి షీలా నగర్ వద్ద నున్న ఎస్. ఆర్ గార్డెన్స్, ఎస్.టి.బి.ఎల్ నందు శుక్రవారం పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అన్నంరెడ్డి ఆదీప్ రాజు చేతుల మీదుగా కుట్టుమిషన్లను పంపిణి చేశారు.

88వ వార్డు వైస్సార్సీపీ ఇంచార్జి జి. మహాలక్ష్మి నాయుడు, వైస్సార్సీపీ రాష్ట్ర యువజన నాయకులు జి జోబ్ దాసు ( చిన్ని), వైస్సార్సీపీ నాయకులు జి గంగ మహేష్, సీతరామ గార్డెన్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోట శాంతరావు, జనరల్ సెక్రటరీ అనిల్,నిర్మల మరియు పి.పి.ఎఫ్ కార్యవర్గం పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని కొనియాడారు. హోప్ వే సంస్థ అధ్యక్షులు మోర్త ప్రకాష్ విచ్చేసిన అతిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా క్షేమాభివృద్ది కొరకు పాటుపడుతూ సమాజంలో మరిన్ని కార్యక్రమాలు చేపడుతూ గత ఆరు సంవత్సరాల నుండి ఇప్పటివరకు రెండువందల కుటుంబాలకు కుట్టు మిషన్లు బహుకరించామని తెలియజేసారు.

# విజయభాను సంపాదకీయం

## విగ్రహారాధన, అవతారతత్వం

భారతీయత అంటే భిన్న సంస్కృతుల, తాత్త్విక ధారల సమ్మేళనం, సహజీవనం అనేది మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రబోధం. 'మహాయాన సంప్రదాయాలలో విగ్రహారాధన, అవతారతత్వం, పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు చోటుచేసుకున్నవి. ఆదిశంకరుల గురువైన గౌడపాదాచార్యులు బౌద్ధ సంప్రదాయంచే ప్రభావితులైనట్లుగా చెప్పబడుట సువిదితాంశమే. ఆయన బుద్ధుడిని హైందవావతారంగా గుర్తించి ప్రస్తుతించారు... బౌద్ధ, జైన, హిందూ సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు చిరకాల సహజీవనం జరిపి ఎన్నెన్నో ఆదానప్రదానాలకు లోనైనవి.. ఆదిశంకరుల అనంతర కాలంలో బౌద్ధ జైనమతాలు రక్తపాత రహితంగా హిందూమత సంప్రదాయాలతో సమరసమైపోవడం కూడా ఒక అద్భుతావహ అనుభవము. అలాగే ఇస్లాం, క్రీస్తు, పారశీక మతాలు భారతీయతను సంతరించుకున్నవి... భాషా, ప్రాంత, మతమూలకమైన భావ వైవిధ్యాన్ని సమన్వయపరచి జాతీయ సమైక్యతలో వినియోగపడే దిశలో వాటిని మలుచుకునే ప్రక్రియ ఈ దేశానికి అనాది నుండి అలవడిందే' అని పీవీ వివరించారు. 'అనేక చారిత్రకాంశాలపై భిన్నాభిప్రాయాలున్నాయి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు... సింధులోయకు చెందే హరప్పా మొహంజదారో సంస్కృతి ద్రావిడులకు చెందినదా, ఆర్యులదా అంటూ వాదవివాదాలిప్పటికీ కొనసాగుతున్నవి' అని వివరిస్తూ- భారతీయ ప్రాచీనాంశాలపై విస్తృత పరిశోధనలు జరగాలని పీవీ సూచించారు.

మానస సరోవర యాత్ర తొలి బృందంలో పీవీ నరసింహారావు సోదరుడు మనోహర్‌రావు కూడా ఉన్నారు. ఈ పర్యటన అనంతరం ఆయన రాసిన 'కైలాస దర్శనం' పుస్తకానికి పీవీ రాసిన ముందు మాట.. కైలాస మానస సరోవర యాత్రను గురించిన ఈ గ్రంథంలో భారతీయ ప్రాచీన సంస్కృతికి చెందిన కొన్ని ముఖ్యాంశాల వివరణకు పూనుకొనడం జరిగింది. హిమాలయ మేరు పర్వతాలు, గంగా, యమునా, సింధూ నదులు, హిందూ దేవీ దేవతా గాథలకు చెందే పలు ప్రదేశాలు, అనేక ఋషుల ఆశ్రమ కేంద్రాలు, హిమాచల పరిసరాలలోని ఎన్నో పవిత్ర స్థలాలు పేర్కొనబడ్డాయి. వైదిక సంస్కృతి, జైన, బౌద్ధ సంస్కృతి, పౌరాణిక సంస్కృతి అనే మూడు శాఖలు కూడా భారతదేశానికి చెందినవే. ఈ మూడు సంస్కృతులు కూడా విశ్వవ్యాప్తంగా ప్రభావం వేసినవి. మానవ నాగరికతా వ్యాప్తికి అసాధారణ పాత్ర వహించినవి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు. ఈ సుదీర్ఘ వివాదంపై ఇతోధిక పరిశోధన కావలసి వుంది.

గత రెండు శతాబ్దాలలో పాశ్చాత్య విద్వాంసుల ఆధిక్యత మన విజ్ఞాన విద్యారంగాలలో విరివిగా కొనసాగినది. ఆ ప్రభావం నేటికీ కొనసాగుతూనే ఉంది. విదేశీ పరిపాలనలో, సంస్కృతీ విజ్ఞానరంగాలలో కొన్ని నియంతృత్వ ధోరణులు అమలైనవి. దివ్య జ్ఞాన సమాజానికి చెందిన మేడం బ్లావైట్‌స్కీ, అనీ బిసెంటు, మిస్టర్ జడ్జిలాంటి వారు తమకు విశ్వాంతరాళాల నుంచి కుతుమి, మోర్యాయనే (బౌద్ధ) దివ్యాత్మల నుంచి దివ్య సందేశాలు వస్తుంటాయని చెపితే, నిజమే కాబోలుననుకొని విశ్వసించినవారు అనేకులున్నారు. తుదకు అదంతా బూటకమని కీ.శే.జిడ్డు కృష్ణమూర్తిగారు ఖండించిన విషయం సువిదితాంశమే. బ్రిటీషు హయాంలో ఇలాంటి ఉదంతాలు అనేకం జరిగినవి.



ఎమ్మెల్సీ, వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు, వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పార్టీ రాష్ట్ర అనుబంధ సంఘాల ఇన్చార్జ్ వి.విజయసాయిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా వేసి సన్మానించిన 35వ వార్డ్ కార్పొరేటర్ విల్లూరి భాస్కర్, స్టేట్ యువజన సభ్యులు శీలం లక్ష్మణ్.

## తొలి వసంతం పూర్తి చేసుకున్న కార్పొరేటర్లకు అభినందనలు తెలిపిన - కె కె రాజు...



సీతమ్మధార (విజయభాను న్యూస్ ): కార్పొరేషన్ ఏర్పడి తొలి వసంతం పూర్తి చేసుకున్న నేపథ్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు జీవీఎంసీ కార్పొరేటర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లు కె కె రాజు కి దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్రావు, 14వ వార్డు కార్పొరేటర్ కటారి.అనిల్ కుమార్ రాజు, మాజీ కార్పొరేటర్ బాక్సర్ రాజు, 48వ వార్డు ఇంచార్జ్ నీలి రవి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు డైరెక్టర్లు,మహిళలు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో గ్రీవెన్స్...



సీతమ్మధార (విజయభాను న్యూస్ ): విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజు కి స్వయంగా విన్నవించారు. వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కె. అనిల్ కుమార్ రాజు, మాజీ కార్పొరేటర్ బాక్సర్ రాజు, 48వార్డు ఇంచార్జ్ నీలి రవి, కిరణ్ రాజు, రామలక్ష్మి, శైలేష్, రాజేష్, సుజాత, కె. సుశీల తదితరులు పాల్గొన్నారు.

# కవి సమయం

## జీవితం

వర్తమానంలో జీవిస్తూ
భవిష్యత్తుకు పునాదులు వేసుకుంటూ
ఆశావహ దృక్పథంతో సాగడం ఆవశ్యం
ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు
ప్రణాళికలు, కార్యాచరణ, పట్టుదల,
క్రమశిక్షణ, ముందుచూపు అత్యావశ్యకం
మనోభావాలలో చైతన్యం
ఆలోచనలలో నూతనత్వం
ప్రవర్తనలో దివ్యత్వం
సంబంధిత రీతిలో ఆదర్శవంతమైన
నూతన నిర్ణయాల రూపకల్పన
భిన్నత్వంలో ఏకత్వం
జాతీయ సమగ్రత, సర్వజీవ సమానత్వం
ఉల్లాస, ఆనందభరితమైన జీవితం
అందరి లక్ష్యం, గమ్యం, ఆశయం

...కవితా రచన
సి.ప్రతాప్

# పంచాంగం

మాసం : ఫాల్గుణ; తిథి : బ.పాడ్యమి ప. 12.30 శనివారం
హస్త రా. 12.24 ఉ.వ.9.16ల 10.52 19-03-2022

a **మేషం** : విలువైన వస్తువుల కొనుగోళ్ళ నిమిత్తం ధనం బాగా ఖర్చు చేస్తారు. ఆస్తుల క్రయ విక్రయాలకు సంబంధించి అగ్రిమెంట్లు వాయిదా వేసు కోవాల్సి వస్తుంది. వాహనం ఇతరులకు ఇచ్చే విషయంలో లౌక్యంగా వ్యవహరించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది. b **వృషభం** :కుటుంబ విషయాలపై దృష్టి సారిస్తారు. మీ యత్నాలు గుంభనంగా సాగించాలి. ఇంటా ఒయటా మీ మాట చెల్లుబాటు కాగలదు. కొబ్బరి, పండ్లు, పువ్వులు, చిరు వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. ఓర్పుతో సర్దుకు పోవ టానికి యత్నించండి. బంధువులు, సోదరుల మధ్య ఆత్మీయతలు నెలకొంటారు. c **మిథునం** : బ్యాంకు డిపాజిట్లు దీర్ఘకాలిక పెట్టుబడులు అనుకూలం. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. స్థిర చరాస్తుల విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. కిట్టని వారు మిమ్ములను తప్పు దారి పట్టించేందుకు యత్నిస్తారు. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో చుక్కెదు రవుతుంది. d **కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, వ్యవహార ఒప్పందాల్లో జాగ్రత్త అవసరం. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. బంధువులతో తగాదాలు ఒత్తిడి తప్పవు. ఒక స్థిరాస్తి కొనుగోలుకు అడ్డంకులు తొలగిపోగలవు. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండ టం శ్రేయస్కరం. e **సింహం** : తలపెట్టిన కార్యక్రమాలు ఆలస్యంగా సాగు తాయి. ఉద్యోగస్థులు సమర్థవంతంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. విద్యార్థునలు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవ హారాలు మీరు కోరుకున్నట్లుగానే వాయిదా పడతాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాన్ని తక్షణం వినియోగించుకోవాలి. f **కన్య** : పెద్దలుగా మీ బాధ్యతలు నిర్వహిస్తారు. సభలు, సమావేశాల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టు కుంటారు. ఎప్పటి నుంచి వాయిదా పడుతున్న పనులు పునఃప్రారంభ మవు తాయి. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు వాయిదా వేయాల్సి వస్తుంది. g **తుల** : కళల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఇచ్చిపుచ్చుకొనే వ్యవహారాలు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. ఉద్యోగస్తులకు బరువు బాధ్యతలు అధికం కావడంతో శ్రమాధిక్యత తప్పదు. ఆలయ సందర్శనాల్లో ఇబ్బందులు తప్పవు. ఏకాంతం కోసం చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి, తగు ప్రోత్సాహం లభిస్తుంది. h **వృశ్చికం** : ఆర్థిక విషయాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తారు. ఉపాధ్యాయులకు, మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. కాంట్రాక్టర్లకు ఇప్పటి వరకు వాయిదా పడుతున్న పనులు పునః ప్రారంభం కాగ లవు. మీ సమర్థత, నిజాయితీలకు ప్రభుత్వము నుంచి మంచి గుర్తిపు, రాణింపు లభిస్తుంది. i **ధనుస్సు** : వ్యాపారాల్లో ఆటుపోట్లను ధైర్యం ఎదుర్కొని లాభాల బాటలో నడిపిస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తుల సహకారం లభిస్తుంది. విద్యార్థులకు వేడుకలకు వేడుకలలో హడావుడి, చురుకు తనం అధికమవుతాయి. వైద్యులకు శస్త్ర చికిత్సల సమయంలో ఓర్పు, ఏకాగ్రత చాలా ముఖ్యం. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. j **మకరం** : దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అందరినీ ఆకట్టుకుంటారు. విద్యార్థులు బజారు తినుబండారాలు భుజించడం వల్ల అస్వస్థతకు లోనవు తారు. భార్యాభర్తల మధ్య అవగాహనాలోపం వల్ల సమస్యలు తలెత్తుతాయి. మీ కళత్ర మొండి వైఖరి మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. k **కుంభం** : కొబ్బరి, పండ్లు, పూల వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. శత్రువుల సైతం ఆకట్టుకుని ముందుకు సాగుతారు. దూర ప్రయాణాల్లో వస్తువుల పట్ల మెళకువ అవసరం. రావలసిన బకాయిలు సకాలంలో అందిన ధనం ఏమాత్రం నిల్వ చేయలేరు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. k **మీనం** :దైవ పుణ్య కార్య క్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిని ఇస్తాయి. రుణాలు తీర్చడానికి చేయు యత్నాలు వాయిదా పడతాయి.

# శుభ ఫలితాలనిచ్చే సుబ్రమణ్యస్వామి

సంకీర్తన

ఒకే శరీరంలో ఆరుముఖాలు పన్నెండు చేతులు గల కార్తికేయునికి సహాయకులుగా పార్వతిదేవి నూపురం నుంచి తొమ్మిది మంది వీరులు జనించారు. వీరబాహు, వీరకేసరి, వీర మహేంద్ర, వీర మహేశ్వర, వీర పురంధర, వీర రాక్షస, వీర మార్తాండ, వీరాంతక, వీర ధీర అని వారిని పిల్వడం జరుగుతోంది. విష్ణు ఆదేశం మేరకు శివుడు ఆ బాలుని నుంచి ప్రణవోపదేశం పొందాడు. ఆ కారణంగా సుబ్రహ్మణ్యేశ్వరుడికి, శివగురు, స్వామానాథ, దేశిక అనే పేర్లు వచ్చాయి. కుమారస్వామి ఇంద్రుని కుమార్తె అయిన దేవయానిని, శివమూర్తి కుమార్తె వల్లీదేవిని వివాహమాడాడు. అలాగే ఆ స్వామి నెమలిన తన వాహనంగానూ, కోడి పుంజును తన ధ్వజంగానూ చేసుకున్నాడు. ఆ కారణంగా స్వామి శిఖివాహనుడు, కుక్కుట ధ్వజుడయ్యాడు. సుబ్రమహ్మణ్వేశ్వరుడి ధ్వజమందు కోడి పుంజు ఉంటుంది. కో అనే ధ్వని ప్రణవమును సూచిస్తుంది. జ్ఞాన భానూదయము నకు ధ్వని సంకేతం. అలాగే స్వామి వాహనమైన నెమలి పురివిప్పి నర్తించునపుడు ఓంకార రూపంలో ఉంటుంది. ఆ కారణంగా స్వామిని ప్రణవ స్వరూపుడిగా చెబుతారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సేవించే సమయంలో ఉరగేశ్వ రాయనమః మహోరణాయనమః అని కీర్తించడం జరుగుతోంది. వల్లీదేవి స్వరూపంలో ఉన్నదని, స్వామి కూడా సర్ప రూపంలో ఉంటాడని పురాణాల ద్వారా అవగతమవుతోంది.తెలుగు రాష్ట్రాలలో సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఈ పర్వదినం రోజున స్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తారు. సుబ్రహ్మణ్య షష్టిరోజున వేకువ జామునే నిద్రలేచి తలంటు స్నానం చేస్తారు. అనంతరం సుబ్ర హ్మణ్యేశ్వరునికి సమర్పిం చడానికి చిలీ (నువ్వులు, బెల్లంతో కలగ లిపినది) తయా రుచేసి, కొబ్బరి కాయలు, అరటి పళ్ళు, పాలు, కోడిగుడ్లతో బయలు దేరుతారు. సుబ్ర హ్మణ్యేశ్వరుడు సర్పా కారుడు కావ డంవల్ల సమీప ప్రాంతాలలో ఉన్న పుట్టలకు చేరుకుని పుట్టను శుద్ధిచేసి, పసుపు, కుంకుమ బొట్లు, అందమైన ముగ్గులతో అలం కరిస్తారు. అనంతరం, పాలు కోడి



గుడ్లను పుట్టలలోవేసి, ప్రసాదాలను, కొబ్బరి కాయలను నివేదిస్తారు. స్వామిని భక్తితో పూజిస్తూ, భజన గీతాలు, భక్తి పాటలతో కీర్తిస్తారు. అనంతరం పుట్ట మన్నును తమ చెవులకు రాసుకుంటారు. అలా చేయడంవల్ల తమకు చెవికి సంబంధించిన వ్యాధులు దరిచేరవని నమ్ముతారు. అలాగే మహిళా భక్తులు, పుట్టలో పాలుపోసి, పుట్ట చుట్టూ భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేస్తారు. సంతాన ప్రాప్తికోసం స్వామిని మనసావాచా ఆరాధిస్తారు. పిల్లలు, స్వామికి ప్రణామాలు అర్పించి మందుగుండు సామాను కాలుస్తారు.

అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే సుబ్రహ్మణ్య ఆరాధన శక్తిని, ఐశ్వర్య మహాద్భా గ్యాలను కల్గిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆ సుబ్రహ్మణ్యే శ్వరుని అపార కృపా రసామృతం అందరిమీదా వెల్లి విరి యాలని మనసావాచా అందరూ పూజిస్తారు. పార్వతీ పరమేశ్వరుల ప్రేమకు, అనుగ్రహానికి ఐక్యరూపం సుబ్రహ్మణ్య స్వామి. స్వామి అనే నాయ ధేయం కేవలం సుబ్రహ్మణ్యానికి సొంతం. దేవ సేనాధిపతిగా, సకల దేవగణాల చేత పూజ లందుకునే దైవం కుమారస్వామి అని పురాణాలు చెబు తున్నాయి. అలాంటి షణ్ముఖుని అనుగ్రహం పొందగలిగితే స్కంద పంచమి, కుమార షష్టి రోజున స్వామని పూజించాలి. కుమారస్వామని పూజిస్తే గౌరీశంకరుల కటాక్షం మనకు లభించినట్టేనని పురాణాలు చెబు తున్నాయి. శివపార్వతుల తనయుడైన కుమారస్వామి గంగాదేవి గర్భంలో పెరిగాడు. ఆమె భరించ లేకపోవడంతో, ఆ శిశువు రెల్లుపొదల్లో జారిపడింది. ఆ శిశువును కృత్తికా దేవతలు ఆరుగురు స్తన్యమిచ్చి పెంచారు.

జారిపడినందున ఆ శిశువునకు స్కందుడని, రెల్లుగడ్డిలో ఆవిర్భవించడంతో శరవణుడని, కృత్తికా దేవతలు పెంచడంతో కార్తికేయుడని కుమారస్వామి అని పిలు స్తారు. ఇక సుబ్రహ్మణ్యునికి ఉన్న ఆరుముఖాలకు ప్రత్యేకతలు ఉన్నాయి. మయూర వాహనాన్ని అధిరోహించి కేళీ విలాసాన్ని ప్రదర్శించే ముఖం, పరమేశ్వరునితో జ్ఞానచర్చలు జరిపి ముఖం, శూరుడనే రాక్షసుని వదించిన స్వరూపానికి ఉన్న ముఖం, శరణు కోరిన వారిని సంరక్షించే ముఖం, శూలాయుధ పాణియై వీరుడిగా ప్రస్ఫుటమయ్యే ముఖం, లౌకిక సంపదల్ని అందించే ముఖం ఇలా ఆరు ముఖాల స్వామిగా ఆనందదాయ కుడిగా స్వామి కరుణామయుడిగా భక్తులచే నీరాజనాలు అందు కుంటున్నాడు. స్కంద పంచమి, షష్టి రోజుల్లో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే సకల సంపదలు, సుఖవంతమైన జీవితం చేకూరుతుందని పురో హితులు చెబుతున్నారు.

# వనదుర్గమ్మవారి ఆలయంలో ఘనంగా ప్రత్యంగిరా హోమం



అన్నవరం, (విజయభాను న్యూస్ ) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో పౌర్ణమి పర్వదినం సందర్భంగా క్షేత్ర రక్షకురాలైన వనదుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం ఘనంగా ప్రత్యంగిరా హోమం నిర్వహించారు.దుష్ట శక్తులను రక్షించేది,శత్రువుల భాధల నుండి రక్షణ కొరకు సకల కార్యముల యందు విజయం చేకూర్చడానికి నిర్వహించే ప్రత్యంగిరా దేవతా హోమాన్ని లోక శ్రేయస్సు కొరకు,సర్వజనహితం కొరకు దేవస్థానం వారు ఘనంగా ప్రత్యంగిరా హోమం నిర్వహించారు.ముందుగా విఘ్నేశ్వరుని పూజ చేసి ప్రత్యంగిరా దేవతా వేద మంత్రాలను పారాయణము చేస్తూ హోమాన్ని చేసారు.అనంతరం వేద మంత్రోఛ్ఛారణలు,మంగళ వాయిద్యాలు నడుమ సుగంధ భరిత ద్రవ్యాలను షోడశోపచార పూజలు చేసి మహా పూర్ణహుతి సమర్పించారు.పూజా కార్యక్రమాలను అర్చకులు చల్లపల్లి.ప్రసాద్ శర్మ,కూచిభట్ల.ప్రసాద్, చిట్టెం.వాసు, ప్రయాగ, రాంబాబు మరియు వేద పండితులు,వైదిక బృందం ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది,భక్తులు,గ్రామస్థులు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పాల్గొన్నారు.


## సత్యదేవుని నిత్యాన్నదాన ప్రధకానికి రూ.2,01,116/- విరాళాలు.





అన్నవరం, (విజయభాను న్యూస్ ) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పధకానికి హైదరాబాదు కు చెందిన యస్.సుబ్బలక్ష్మి రూ.1,01,116/- విరాళమును దేవస్థానం పిఆర్వో కొండలరావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో కృష్ణ జమ్మ అష్టమి రోజున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.అదేవిధంగా హైదరాబాదు కు చెందిన సి.సత్యనారాయణ,బి.సత్యనారాయణ లు రూ.1,00,000/- విరాళమును దేవస్థానం పిఆర్వో కొండలరావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో శ్రావణ శుక్ల విధియ రోజున అన్నదానం అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా దాతలు ఇరువురిని దేవస్థానం పిఆర్వో అభినందించారు.

# సీఎం సహాయకనిధి చెక్కు పంపిణీ




దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : మండలంలోని నాగయ్యపేట పంచాయతీ శివారు సీతంపేట గ్రామానికి చెందిన వాకాడ ఎర్రయ్యమ్మ నడవలేని పరిస్థితిలో ఇంటికి పరిమితమై కుటుంబాన్ని పోషించుకోవడం లో అవస్థలు పడుతున్నారు. అలాగే ఆ ఇంటికి పెద్ద దిక్కు లేకపోవడంతో ఆమె ఆరోగ్య పరిస్థితి విషయం తెలుసుకున్న ప్రభుత్వవిప్ మాడుగుల శాసనసభ్యుడు బూడి ముత్యాలనాయుడు, ఆమెకు మెరుగైన వైద్యం చేసుకునేందుకు సీఎం సహాయనిధి నుంచి రూ. 45 వేల రూపాయల చెక్కును శుక్రవారం ఎంపీడీవో సమావేశ మందిరంలో అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ బూడి మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జడ్పిటిసి కర్రీ సత్యం, మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, వైఎస్ఆర్ సిపి మండల అధ్యక్షుడు బోయిలకింతాడ సర్పంచ్ బూరే బాబురావు, దేవరాపల్లి సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి, వంటాకు శ్రీను, జామి గోవింద, తమటపు శెంభునాయుడు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గడప గడపను తట్టి సంక్షేమ తీరును పరిశీలించిన శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ

## ఫాల్గుణ నేతృత్వంలో సాగిన జీనబాడు పంచాయతీ పర్యటన







అనంతగిరి, విజయభాను న్యూస్, అనంతగిరి రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిందే తడవు ఆయన ఆదేశాలను తూ చ తప్పకుండా పాటించే వారిలో ముందుగా ఉండేది ఎవరు అంటే అది అరకులోయ ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ అని చెప్పక తప్పదు. జగన్ సర్కారు అమలు చేస్తున్న నవరత్నాలు గ్రామాల్లో పర్యటించి గడపగడపకు వెళ్లి సమీక్షించాలని ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం శాసన సభ్యులు శ్రీ చెట్టి ఫాల్గుణ శుక్రవారం అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి వైసీపీ మండల అధ్యక్షుడు శెట్టి ఆనంద్ తో కలిసి జీనబాడు పంచాయతీలో విస్తృతంగా పర్యటించారు. పెదగంగవరం గ్రామంలో లో కొండ దొర, వీధి, భగతవీధి,,వెల్లంపేట వీధులకు వెళ్లి గడపగడపకు తట్టి స్థానికులకు నవరత్నాలు అమలు తీరుపై ఆరా తీశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని ఈ మేరకు గ్రామ వాలంటీర్లు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అనంతరం జీనబాడు గ్రామ సచివాలయం లో అధికారులతో స్థానికులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఆదేశాలుజారీచేశారు .మాకనాపల్లి,బెంబి,పాలబంద గ్రామాలకు రహదారి కల్పించాలని,రైవాడ జలాశయం వెనుక ఉన్న వీరభద్రపురం,పనసలగరువు,చీడిమెట్ట, కొత్త బురగ గ్రామాలకు వెళ్లేందుకు వీలుగా మర బోట్లు ఏర్పాటు చేయాలని,సరియా గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరారు .అదేవిధంగా రెండు కోట్ల వ్యయంతో నిర్మించిన బాలికల వసతి గృహం విద్యుత్ సదుపాయం లేక ప్రారంభానికి నోచుకోలేదని చెప్పడంతో భవనాన్ని పరిశీలించి సమస్య ఐటీడీఏ పీవో తో మాట్లాడతానని హామీ ఇచ్చారు.ఎంపీటీసీ పార్టీలో చేరికలి ఎంపీటీసీగా గెలుపొందిన స్వతంత్ర అభ్యర్థి రంసాల వెంకటలక్ష్మి, ఆమె భర్త, రామన్న దొర, వైసిపి తీర్థం ఎమ్మెల్యే చెట్టిపాల్గుణసమక్షంలోతీసుకున్నారు. కొంతకాలంగా పార్టీకి దూరంగా ఉన్న వీరు తిరిగి వైసీపీలోకి చేరారు. జగన్ సర్కార్ లో తాము భాగస్వాములుగా ఉండాలనే దృక్పథంతోనే పార్టీలో చేరామని వారు తెలిపారు. పెద కోట,కివర్ల, పినకోట, జీనబాడు పంచాయతీలలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి ఎమ్మెల్యే ఫాల్గుణ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు అప్పారావు,మాధవి,గణేష్ అన్నపూర్ణ దేవి, ముత్యాలమ్మ ఎంపీటీసీలు సిరగం శ్రావణి వైస్ ఎంపీపీ బాడం శకుంతల, పిఎసిఎస్ డైరెక్టర్ వరలక్ష్మి వైసీపీ నాయకులు రామకృష్ణ, బాడం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు,

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల ను పరిశీలించిన ఎమ్మెల్యే అదీప్ రాజ్



సబ్బవరం : ఈ నెల 31న జరగనున్న వైయస్సార్ ఇళ్ల పట్టాల పంపిణీకి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖ జిల్లా సబ్బవరం మండలం పైడివాడ అగ్రహారం విచ్చేయుచున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ పైడివాడ అగ్రహారం లో ఏర్పాటు చేసిన ఇళ్ల స్థలాల లే అవుట్ లను పరిశీలించారు. అలాగే ముఖ్యమంత్రి హెలిప్యాడ్, సమావేశ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తల పెట్టిన అర్బన్ హౌసింగ్ ఇళ్ల పట్టాల పంపిణి ఈ నెల 31 న ముఖ్యమంత్రి పైడివాడ అగ్రహారంలో చేయనున్నట్లు తెలిపారు.40 వేల మంది అర్బన్ లబ్ధిదారులకు పట్టాలు పంపిణి జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎరుకునాయుడు పాలెం సర్వే నెంబర్ 73, 75 లలో, పైడివాడ అగ్రహారం సర్వే నెంబర్ 164, 165 లలో ఏర్పాటు చేస్తున్న లే అవుట్ లను పరిశీలించారు.ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి సమావేశం వేదిక, జన సమీకరణ, బందోబస్తు ఏర్పాట్లు పై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డాది అప్పల రాజు, జెడ్ పి వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు, ఎంపీపీ బోకం సూర్యకుమారి, రామునాయుడు,సబ్బవరపు నారాయణ మూర్తి, పెచ్చెట్టి రమేష్ నాయుడు, కాపుశెట్టి శేషుబాబు, పైలా శ్రీనివాసరావు, తహసీల్దార్ రమాదేవి, సి ఐ చంద్రశేఖరరావు, వి ఎం ఆర్ డి ఏ అధికారులు, హౌసింగ్ అధికారులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుమారుడు కన్పించలేదనీ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

భీమునిపట్నం : కుమారుడు కన్పించలేదనీ తండ్రి భీమిలి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదుచేశారు. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం స్థానిక చిన్న బజార్ కు చెందిన రేలంగి మార్కండేయ సూర్యారావు గురువారం ఉదయం తన ఇంటినుంచి కారులో విశాఖ వైపు వెళ్లి రాక పోవడంతో విశాఖ,విజయనగరం, కొత్త వలస ప్రాంతాలలో వెదికారు. కాగా ఆయన వెళ్ళిన కారు విజయనగరం జిల్లా గంట్యాడ మండలం లో ఉన్నట్లు సమాచారం అందడంతో కుటుంబసభ్యులు అక్కడకు వెళ్లి చూసినా ఎవరూలేరనీ తెలిపారు. అయితే ఫోన్ చేస్తే ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. సాయంత్రం 6.30 గంటల సమయంలో తన తమ్ముడుకి సారీ,అమ్మ నాన్నలను బాగా చూసుకో అని మెసేజ్ పెట్టారు. దాంతో రేలంగి సూర్యారావు తండ్రి రేలంగి అప్పలనర్సయ్య పోలీస్ స్టేషన్ లో గురువారం ఫిర్యాదు చేసినట్లు చెటప్పారు. ఈ కేసును ఎస్.ఐ రాంబాబు కు ఇన్వెస్టిగేషన్ చేయమని అప్పగించినట్లు చెప్పారు.

## నేడే శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ. అమ్మవారి చాటింపు

భీమునిపట్నం ,: భీమిలి గ్రామదేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి గుడివద్ద ఈ రోజు అనగా శనివారం అమ్మవారి చాటింపు జరుగునని ఉత్సవ కమిటీ అద్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు చెప్పారు. అర్ధరాత్రి 12 గంటలకు అమ్మవారి గరగను తంగేడు పూలతో అలకరించి గుడివద్ద నుంచి గ్రామ పురవీదుల గుండా వివిద నేలవేషాలు, బాణాసంచా తో గరగను ఊరేగించిపాత బస్సు స్టాండ్ వద్ద వున్న చదునుపట్టు వద్ద పెడతామని ఆలయ వంశపారంపర్య పూజారి చౌదరి సత్యరాజు తెలియ జేశారనీ. ఈ చాటింపు. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గోవాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అద్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి కనకల అప్పలనాయుడు, కోశాధికారి పాసి మధు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వాసుపల్లి ఎల్లాజి, కో ఆర్డినేటర్ వాడమొదలు జగ్గారావు , ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వాసుపల్లి .కొండ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం, నాటు సారా నిషేదించకపోతే రానున్న కాలంలో టి డి పి నుంచి పరిణామాలు త్రీవంగా ఉంటాయి

### భీమిలి నియోజక వర్గ ఇంచార్జ్ కోరాడ రాజుబాబు




భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గం స్థానిక టి డి పి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో భీమిలి నియోజక వర్గ ఇంచార్జ్ కోరాడ రాజుబాబు మాట్లాడుతు అధికారంలో కి వైసీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే అంచెలంచెలుగా మద్యపానం నిషేధిస్తామని చెప్పిన జగన్ రెడ్డి ఎందుకు ఆదిశగా ప్రయత్నం చేయలేకపోయారని నిలదీశారు. పాదయాత్రలో మద్యపానం నిషేధం ద్వారా ప్రతీ ఆడపడుచు కళ్ళల్లో ఆనందం నింపితానని చెప్పిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో సారా ఏరులై పారుతున్నా ఎందుకు మౌనం వహిస్తున్నారని అడిగారు. గతంలో కూడా టి డి పీ నాయకులు కల్తీ మద్యం,నాటు సారా తాగి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు అని చెప్పిన జగన్ ప్రభుత్వం పెడచెవిన పెట్టి పట్టించుకోకపోవడం వలన జంగారెడ్డిగూడెంలో ఒకే గ్రామంలో 25 మంది చనిపోయారు అని చెప్పారు ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం కల్తీ మద్యం,నాటు సారా నిషేదించకపోతే రానున్న కాలంలో టి డి పి నుంచి పరిణామాలు త్రీవంగా ఉంటాయి అని హెచ్చరించారు, రాష్ట్ర కార్యదర్శి 3వ డివిజన్ ఆధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు అసెంబ్లీలో ఉంటే ప్రభుత్వం చేసే తప్పులపై నిలదీస్తారని భయపడి కుంటిషాకు చెప్పి సస్పెండ్ చేశారని గంటా నూకరాజు అన్నారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి రాష్ట్రం పరువు తీస్తున్నారని అన్నారు. కల్తీ మద్యం, కల్తీ సారా త్రాగి 30 నుండి 40 సంవత్సరాల వయస్సు ఉన్నవారు చనిపోతున్నారని అన్నారు. భీమిలి నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని చెత్త బ్రా%శీ%డ్లను జగన్ రెడ్డి సర్కారు లక్ష్యంగా పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. అక్రమార్జనే ద్యేయంగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తుందని దుయ్యబట్టారు. పేద కుటుంబాల యొక్క అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం సారా తయారీ కేంద్రాలు ద్వారా భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ నియోజకవర్గ సెక్రటరీ పిట్టా సురేష్ ,1వ వార్డు ప్రధాన కార్యదర్శి వానపల్లి సత్య,2వ వార్డు ఆధ్యక్షులు నీలకంఠం , గణేష్ రెడ్డి,

పాసి త్రినాధ్ కుమార్ , తొత్తడి.సూర్యా,

దంతులూరి సిద్ధార్థ వర్మ , మరుపిళ్ళ రాజేంద్రప్రసాద్ ,బడికంఠం నీలకంఠం, పిట్టా సురేష్ పుక్కళ్ళ లక్ష్మీ కుమారి, పైడిపల్లి ఎల్లయ్యమ్మ, వానపల్లి సత్య, వాడమొదలు రాంబాబు, లక్ష్మణరావు, పైడిపల్లి నర్సింగరావు, గండిబోయిన పోలిరాజు, వియ్యపు పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వగంధ... ఎంతో మేలు!



భారతీయ జిన్‌సెంగ్‌గా పిలిచే అశ్వగంధను వేల సంవత్సరాల నుంచీ ఆయుర్వేదంలో వాడుతున్నారు. అది అద్భుతమైన ఔషధమనీ, ముఖ్యంగా స్త్రీలలో బరువు తగ్గేందుకూ ఒత్తిడిని తగ్గించేందుకూ తోడ్పడుతుందనీ, దీన్ని వాడటం వల్ల శారీరకంగానూ మానసికంగానూ కూడా ఆరోగ్యంగా ఉండొచ్చనీ ఆధునిక నిపుణులూ పేర్కొంటున్నారు.

ఒత్తిడి కారణంగా ఆహారం ఎక్కువగా తీసుకుంటారు అనేది ఇప్పటికే అనేక పరిశీలనల్లో స్పష్టమైంది. అయితే అశ్వగంధ వల్ల ఆందోళన, ఒత్తిడి వంటివి తగ్గుతాయనీ తద్వారా ఫుడ్ క్రేవింగ్ కూడా తగ్గడంతో బరువు అదుపులో ఉంటుందనీ తాజా పరిశోధనలూ చెబుతున్నాయి.

హార్మోన్ల అసమతౌల్యంతో తలెత్తే మధుమేహ సమస్యల్నీ ఇది నిరోధిస్తుంది. కాబట్టి పీసీఓడీ, ఇతరత్రా నెలసరి సమస్యలతో బాధపడేవాళ్లకి ఇది ఎంతో మేలు చేస్తుంది. మెనోపాజ్ సమయంలో తలెత్తే అనేక సమస్యలకు ఇది మందులా పనిచేస్తుంది.

రక్త ప్రసరణను పెంచడం ద్వారా స్త్రీ, పురుషులిద్దరిలోనూ లైంగిక శక్తి పెరిగేలా చేస్తుందట. ముఖ్యంగా సంతానలేమితో బాధపడుతున్న పురుషులు దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శు క్ర కణాల శాతం పెరిగి సంతానం కలిగే అవకాశాలు ఎక్కువని అధ్యయనంలో తేలింది. అదేసమయంలో టెస్టోస్టెరాన్ హార్మోన్ శాతం పెరగడంతో కండరాలూ శక్తిమంతమవుతాయి.

లి నిద్రలేమినీ కీళ్లనొప్పుల్నీ తగ్గించే గుణం కూడా దీనికి ఉంది. మతిమరుపుతో బాధపడుతోన్నవాళ్లకీ అశ్వగంధ మంచి మందే. కాబట్టి దీన్ని సప్లిమెంట్లు లేదా టీ రూపంలో తీసుకుంటే అన్ని విధాలా ఆరోగ్యానికి మేలు చేస్తుంది అంటున్నారు నిపుణులు.

# ఈ తృణధాన్యాలతో వ్యాధులు దూరం!




మధుమేహం, కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు, క్యాన్సర్లు, గుండె జబ్బుల వంటి పలు వ్యాధుల బారినుంచి తప్పించుకోవాలంటే నిత్యం ఆహారంలో తృణధాన్యాలను సమృద్ధిగా తీసుకోవాలని పరిశోధకులు సూచిస్తున్నారు. తృణధాన్యాల్లో పుష్కలంగా ఉండే ఫైబర్‌తో పాటు వీటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం మూలంగా పలు అనారోగ్యాల నుంచి మిల్లెట్స్ మనకు రక్షణ కల్పిస్తాయి. రక్తంలో చక్కెర నిల్వలను సమర్థంగా నిర్వహించడంలో మిల్లెట్స్ కీలక పాత్ర పోషిస్తాయి.

జీఐ తక్కువగా ఉండటంతో పాటు వీటిలో ఉండే అధిక ఫైబర్ మధుమేహాన్ని సమర్థంగా నియంత్రిస్తుంది. ఎముకలు, కండరాల పుష్టికి తృణధాన్యాలు మేలు చేస్తాయని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. మిల్లెట్స్‌లో ఉండే క్యాల్షియం, మెగ్నీషియం, ఐరన్ ఎముకల ఆరోగ్యానికి ఉపకరిస్తాయి. మిల్లెట్స్‌లో ఫైబర్, ప్రొటీన్, ఇతర పోషకాలు జీవక్రియల వేగం పెంచి జీర్ణక్రియలు సాఫీగా సాగేలా చూస్తాయి. మిల్లెట్స్‌లో ఉండే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను తగ్గిస్తాయి.

మంచి కొలెస్ట్రాల్ హెచ్‌డీఎల్‌ను పెంచడంతో పాటు చెడు కొలెస్ట్రాల్ ఎల్‌డీఎల్‌ను తగ్గిస్తూ మెరుగైన కొలెస్ట్రాల్ లెవెల్స్ మెయింటెన్ చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. గ్లూటెన్ రహిత ఆహారంగా మిల్లెట్స్ ప్రాచుర్యం పొందాయి. గ్లూటెన్ ఇన్‌టాలరెన్స్ కలిగిన వారు కూడా వీటిని నిరభ్యంతరంగా తీసుకుని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. రాగులు, సజ్జలు, జొన్నలు, సామలు, అరికలు, అలసందలు, ఉలవలు వంటి తృణధాన్యాలను తరచూ తీసుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# రోజూ ఈ పండు తిన్నారంటే మలబద్ధకం సమస్య మటుమాయం..!



సాధారణంగా అందరూ తమ జీవితంలో ఏదో ఒక సమయంలో చిన్నచిన్న అనారోగ్య సమస్యల బారినపడుతుంటారు. అయితే, ఇలాంటి అనారోగ్య సమస్యలకు ఔషధాలే అక్కర్లేదు. చిన్నచిన్న చిట్కాలు పాటిస్తే సరిపోతుంది. సమస్యను బట్టి వంటింటి పదార్థాలు, పండ్లు, కూరగాయలు ఇలాంటి సమస్యల పరిష్కారానికి తోడ్పడుతాయి. అయితే, మలబద్ధకం సమస్యకు అరటిపండు మంచి ఔషధంగా పనిచేస్తుంది.అరటిపండులో కార్బోహైడ్రేట్స్, ప్రొటీన్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది సులభంగా జీర్ణం కూడా అవుతుంది. అందుకే డాక్టర్లు రోజూ ఒక అరటిపండు తినాలని చెబుతారు. ఈ అరటిపండు అజీర్తిని పోగొట్టి శరీరానికి మేలు చేస్తుంది. అందుకే హిందూ సంప్ర దాయంలో ఏ శు భకార్యం జరిగినా భోజనంతోపాటు ఈ పండును కూడా ఇస్తుంటారు. అంతేకాదు ఈ పండుతో ఇంకా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో తెలుసుకుందామా..?

అరటిపండుతో ఇవీ లాభాలు..

అరటిపండులో పొటాషియం ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఎముకలు, దంతాలకు చాలా మంచిది. శరీర కండరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది.

ఈ పండులో ఉండే పోషకాలు మధుమేహం, ఆస్తమా, అధిక రక్తపోటు, క్యాన్సర్‌ను నివారిస్తాయి.

కిడ్నీల ఆరోగ్యానికి కూడా ఇది ఉపకరిస్తుంది. వారానికి రెండు లేదా మూడు అరటిపండ్లు తినడంవల్ల కిడ్నీ సంబంధిత జబ్బుల బారిన పడే ముప్పు నుంచి తప్పించుకోవచ్చు.

అరటిపండులో ఇందులో పీచుపదార్థం ఎక్కువగా ఉంటుంది. అందుకే మలబద్ధకానికి ఇది మంచి మందు.

ఇక ఈ పండులో కొవ్వులు తక్కువ మోతాదులో ఉంటాయి. బరువు తగ్గాలనుకునేవారికి మంచిది. ఇందులో ఉండే పిండిపదార్థం కడుపు నిండిన భావన కలిగించి, ఆకలిని తగ్గిస్తుంది.

ఈ పండు పేగులను ఉత్తేజపరుస్తుంది. దీనివల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

దీనిలో ఉండే 'బాన్‌లెక్' అనే రసాయనానికి ఎయిడ్స్ వైరస్‌పై పోరాడే శక్తి ఉందని ఓ రీసెర్చ్‌లో తేలింది. ప్రస్తుతం ఈ వైరస్ నిరోధానికి వాడుతున్న 'టీ20, మారావిరాక్' మందులతో సమానంగా ఈ రసాయనం పనిచేస్తుంది. లెక్టిన్ రసాయనం వైరస్‌ను శరీరంలో ప్రవేశించకుండా అడ్డుకుని ఇన్‌ఫెక్షన్‌ను నిరోధిస్తుంది.

ఇందులో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ శరీరంలో ప్రవేశించగానే సెరటోనిన్‌గా మారుతుంది. తద్వారా ఒత్తిడి తగ్గుతుంది. మానసిక ప్రశాంతతను కలుగజేస్తుంది. రాత్రిపూట పాలతో కలిపి తీసుకుంటే నిద్ర బాగా పడుతుంది.

## ముఖానికి ఎర్ర కందిపప్పు



చర్మసమస్యల్ని మన ఇంట్లో ఉన్న పప్పుదినుసులతోనూ చక్కగా నివారించుకోవచ్చు. ఉదాహరణకు ఎర్ర కందిపప్పుతో రకరకాల ప్యాక్‌లు వేసుకోవడం ద్వారా ముఖాన్ని అందంగా మెరిసేలా చేయవచ్చు. అరకప్పు ఎర్ర కందిపప్పుని రాత్రంతా నాననిచ్చి ఉదయాన్నే మెత్తగా రుబ్బాలి. ఆ తరవాత అందులో పావుకప్పు పచ్చిపాలు పోసి కలపాలి. ఇప్పుడు దీన్ని ముఖానికి మర్దించినట్లుగా పూసి ఇరవై నిమిషాల తరవాత కడిగేయాలి. ఇలా చేయడం వల్ల ఇది ట్యాన్‌ని తొలగించి, చర్మరంధ్రాలు తెరచుకునేలా చేసి ముఖం మెరిసేలా చేస్తుంది. జిడ్డునీ తొలగిస్తుంది. తద్వారా మెటిమల్నీ రాకుండా అడ్డుకుంటుంది. టేబుల్‌స్పూను ఎర్ర కందిపప్పు పొడికి 2 టేబుల్‌స్పూన్ల పాలు,చిటికెడు పసుపు, మూడు చుక్కల కొబ్బరి నూనె కలిపి పేస్టులా చేసి ముఖానికి పట్టించాలి. రెండు నిమిషాల తరవాత వేళ్లతో రుద్దుతూ కడిగేయాలి. ఇలా రోజూ చేస్తే ముఖం ఎంతో తేటగా మచ్చల్లేకుండా ఉంటుంది. అరకప్పు ఎర్ర కందిపప్పుని రాత్రంతా నాననిచ్చి ఉదయాన్నే రుబ్బి టీస్పూను పచ్చిపాలు, టీస్పూను బాదం నూనె కలిపి పేస్టులా చేసి ముఖానికి పట్టించి ఇరవై నిమిషాల తరవాత కడిగేస్తే ముఖం కాంతిమంతంగా మెరవడమే కాదు, మచ్చలూ, మొటిమలూ కూడా తగ్గుతాయి.



# కోరుకున్న భోజనం వండిపెట్టే హొటల్



సాధారణంగా ఏ హొటల్‌కైనా వెళ్తే...మెనూ చూసి నచ్చిన పదార్థాలు ఆర్డరిస్తాం. కానీ ఈ కలినరీ లాంజ్‌లో మాత్రం మనం కోరుకున్న ఏ వంటకాన్నైనా వండి వడ్డిస్తారు. అంతేనా, దేశ విదేశాల్లో ఉన్న ఏ షెఫ్‌నైనా పిలిపించుకుని మరీ వండించుకోవచ్చు. మెచ్చింది తయారు చేయడం నేర్చుకోవాలనుకుంటే... వాళ్లు తరగతులూ తీసుకుంటారు. పిల్లలకోసం ఆన్‌లైన్-ఆఫ్‌లైన్ కోర్సులూ, డీఐవై కిట్‌లూ అందిస్తారు... మరెన్నో ప్రత్యేకతలున్న ఈ హొటల్ హైదరాబాద్‌లో ఉంది..

వినియోగదారుల్ని మెప్పించాలంటే... మెనూలోని వంటకాలు రుచిగా ఉంటే మాత్రమే చాలదు. దాన్ని ఆస్వాదించే వాతావరణం, వైవిధ్యమైన ఆకర్షణలు కూడా ఉండాలి. వీటితో పాటు ఆహార ప్రియుల్ని మెప్పించేలా కస్టమైజేషన్ చేయడమే మా ప్రత్యేకత అంటున్నారు 'ది కలినరీ లాంజ్' నిర్వాహకుడు గోపీ కిశోర్ బైలుప్పుల. దీన్ని 2018లో ఏర్పాటు చేశారు. కార్పొరేట్, బిజినెస్ సమావేశాలూ, వ్యక్తిగత, కుటుంబ వేడుకలూ... ఏవైనా ఇక్కడ ప్రత్యేకంగా జరుపుకోవచ్చు. అంతా కలిసి నచ్చినవి వండి వడ్డించుకోవచ్చు. ఖండాంతర రుచులు మొదలుకుని స్థానిక వంటకాల వరకూ ఏవైనా కోరుకోవచ్చు. ఇక్కడ ఏ ఒకరో ఇద్దరో మాత్రమే షెఫ్‌లు ఉంటారనుకుంటే పొరపాటు. ప్రపంచ వ్యాప్తంగా 500కుపైగా షెఫ్‌లతో ఒప్పందం చేసుకుందీ సంస్థ. వారిలో జాతీయ, అంతర్జాతీయ స్టార్‌షెఫ్‌లు గరిమా అరోరా, మిషెల్లిన్, జాన్సన్, మందర్ వంటి వారెందరో ఉన్నారు. వారినే ఇక్కడకు రప్పించుకునీ వండించుకోవచ్చు కూడా.

బడ్జెట్ చెబితే చాలు... : వైవిధ్యాన్ని కోరుకునే అతిథుల బడ్జెట్ ఆధారంగా కస్టమైజ్డ్, లగ్జరీ, ప్రీమియర్ ఏర్పాట్లు చేస్తారు. అవసరమైతే గంటల చొప్పున ఆ ప్రదేశాన్నీ అద్దెకు తీసుకోవచ్చు. కొవిడ్ తర్వాత ప్రైవేట్ డైనింగ్‌కి ఆదరణ పెరగడంతో రాజకీయనాయకులూ, సినీతారలూ, వ్యాపార వేత్తలెందరో ఈ సంస్థకు ఖాతాదారులుగా మారారు. ఇందుకోసం ప్రత్యేకంగా కాంట్రాక్ట్‌లూ చేసుకుంటున్నారు. కార్పొరేట్ సమావేశాల కోసం సంస్థ సుమారు వందకు పైగా థీమ్‌లను సిద్ధం చేసింది. డెలాయిట్, గూగుల్, మైక్రోసాఫ్ట్ సంస్థలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫార్చ్యూన్ 500 కంపెనీలకు చెందిన టాప్ సీఎక్స్‌వోల సమావేశానికీ, సింగపూర్‌కి చెందిన గూగుల్ గ్లోబల్ టీమ్‌కూ, ఈవో గ్రూప్- సీఈవో క్లబ్ వంటివి ఏర్పాటు చేసుకున్న కార్యక్రమాలకూ ఆతిథ్యం ఇచ్చింది.

పిల్లలకోసం ప్రత్యేకంగా... : షెఫ్‌ల ఆధ్వర్యంలో ఇంటిల్లిపాదీ వంటల తయారీలో పాలు పంచుకుంటూ...రుచులను ఆస్వాదించే భిన్నమైన అనుభూతి పిల్లలను మెప్పిస్తుంది. అందుకే చిన్నారులకోసం కుకింగ్, బేకింగ్ క్లాసులూ నిర్వహిస్తోందీ కలినరీ లాంజ్. ఇలా ఐదు వేలమంది చిన్నారులకు పాకశాస్త్ర పాఠాలు చెప్పారు షెఫ్‌లు. విభిన్న వంటకాల తయారీ వర్క్ షాప్‌లెన్నో నిర్వహించారు. స్టార్ హొటళ్లతో ఒప్పందం చేసుకుని యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాల్నీ కల్పిస్తోందీ సంస్థ. ఇక, కొవిడ్ తర్వాత ఇంటికే పరిమితమైన చిన్నారుల కోసం ప్రత్యేకంగా డీఐవై కిట్లు రూపొందించి 'ఆరెంజ్ ఫిగ్' పేరుతో మార్కెట్‌లోకి తెచ్చారు. చందా విధానంలో నెలకు నాలుగు రకాల కిట్లు ఇంటికే వచ్చేలా డిజైన్ చేశారు. అమెజాన్, ఫ్లిఫ్‌కార్ట్, బిగ్‌బాస్కెట్ వంటి ఈ కామర్స్ సైట్లలోనూ అందుబాటులో ఉన్న వీటిని తెలుగు రాష్ట్రాలతో పాటు ముంబయి, దిల్లీ, దుబాయ్, ఆస్ట్రేలియా, అమెరికా వంటి చోట్లకూ పంపిస్తున్నారు. అలానే కొత్తగా హొటల్ రంగంలోకి రావాలనుకునేవారికి డిజైనింగ్, మెనూలాంటివీ తయారు చేసి ఇస్తారు.

ఈ ఆలోచనకు పునాది... : గోపీ కిశోర్‌ది కాకినాడ. షెఫ్ కావాలనుకున్న అతడు కొన్ని పరిస్థితుల వల్ల ఇంజినీర్ అయ్యాడు. పదేళ్ల పాటు కార్పొరేట్ కొలువు చేసినా సంతృప్తి ఇవ్వకపోవడంతో దాన్ని వదిలేశాడు. 2014లో మొదట పర్యటకులకు ఇంటి భోజనం అందించేలా 'ఫీస్ట్' పేరుతో స్టార్టప్‌ని ప్రారంభించాడు. డిన్నర్ టేబుల్ టికెట్స్ విధానంలో ఓ వంద కార్యక్రమాలు చేశాక... దానికి కొనసాగింపుగా ఈ కలినరీ లాంజ్ ఆలోచన పుట్టుకొచ్చింది. ప్రస్తుతం యాభై మందికి ఉపాధి కల్పిస్తోందీ సంస్థ.





# పండ్లతోనూ వేడివేడి టీ..!








కొవిడ్... ప్రపంచాన్ని చుట్టేసింది. జీవనశైలిలో ఎన్నో మార్పుల్నీ తీసుకొచ్చింది. ఆహారపుటలవాట్లయితే చెప్పే పనే లేదు. ఆరోగ్యసూత్రాలంటే గిట్టనివాళ్లను సైతం తు.చ. తప్పక పాటించేలా చేసింది. అదీ ఎంతగా అంటే- అల్లం, వెల్లుల్లి, పసుపు, మిరియాలు.... వంటి మసాలా దినుసుల్నీ సుగంధద్రవ్యాలనే కాదు, చల్లచల్లగా తాగే పండ్ల రసాలను సైతం వేడివేడి టీ రూపంలో చప్పరించేంతగా..!

గ్రీన్ టీ, బ్లాక్ టీ, పూల టీలు సాచెట్లూ బ్యాగ్‌ల రూపంలో రావడం తెలిసిందే. వాటికే పండ్లూ ఔషధమొక్కల ఫ్లేవర్లు జోడించినవీ వస్తున్నాయి. అయితే ఇప్పుడు అచ్చంగా పండ్లతో చేసిన పొడులూ టీ బ్యాగ్స్ రూపంలో వస్తున్నాయి. వాటిని కూడా ఎంతో ఇష్టంగా వేడి వేడిగా తాగేస్తున్నారు.

పండ్లేమిటీ... టీ ఏమిటీ అనిపిస్తోంది కదూ. నిజమే, ఏదయినా తేయాకుతో తయారైనదయితేనే అది టీ. కానీ ఇప్పుడు దాని అర్థమే మారిపోయింది. మసాలా దినుసులయినా సుగంధ ద్రవ్యాలయినా పూలరేకులయినా వేటినైనా నీళ్లలో వేసి మరిగించి తాగే ప్రతీదీ టీనే. ఒకప్పుడు దీన్నే మనవాళ్లు కషాయం అనేవారు. కానీ యాంటీవైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్... వంటి ఔషధగుణాలున్న ప్రతీ మొక్కనీ మొక్క భాగాలనీ కూడా నీళ్లలో వేసి మరిగించి తాగడం అలవాటుగా చేసుకున్నారీమధ్య. అందులో భాగంగా ఇప్పుడు పండ్లనీ వేడివేడిగా తాగేస్తున్నారన్నమాట. అదెలా అంటే...

సీజన్‌లో దొరికే పండ్లను మిగిలిన అన్నికాలాల్లోనూ తినగలిగేలా ఎండబెట్టి లేదా పొడి రూపంలో నిల్వ చేయగలిగే టెక్నాలజీ అంతటా వాడుకలోకి వచ్చింది. దాంతో ఆయా పండ్లను డ్రై ఫ్రూట్స్‌గాగానీ పొడి రూపంలోగానీ తీసుకోవడం పెరిగింది. అయితే ఇంతకాలం ఆ పొడిని మిల్క్‌షేక్‌లూ ఐస్‌క్రీమ్‌లూ పుడ్డింగులతోబాటు జ్యూస్‌గా చేసుకుని చల్లచల్లగా తాగుతూ వచ్చారు. కొవిడ్ రాకతో వాటిని వాడుకునే విధానం మారిపోవడంతో అనేక కంపెనీలు ఫ్రూట్ టీలను తయారుచేస్తున్నాయి. వీటినే టై(టీ)సేన్స్ అనీ అంటున్నారు. అంటే- తేయాకు లేని టీలని అర్థమట. దాంతో ప్రపంచవ్యాప్తంగా బ్లాక్ టీ వినియోగం తగ్గి టైసేన్స్ వాడకం పెరిగిందట. వీటివల్ల ఆరోగ్యానికి హాని లేకపోవడమే ఇందుకు కారణం.



కెఫీన్ ఉండదు..! : పండ్లను వేడి చేయడం వల్ల వాటిల్లోని ఆరోగ్య గుణాలు తగ్గిపోతాయన్న సందేహం సహజమే. అయితే గ్రీన్ టీ తయారీ మాదిరిగానే నీళ్లను మరిగించాకే పండ్లతో చేసిన పొడినీ కలుపుతారు. కాబట్టి వాటిల్లోని విటమిన్లకీ యాంటీఆక్సిడెంట్లకి నష్టం కలగదు సరికదా, పండ్లలో అధిక శాతంలో ఉండే ఆంథోసైనిన్ల వల్ల జలుబూ దగ్గూ వంటి వాటికి ఉపశమనంగానూ ఉంటుందట. గ్రీన్ టీలో మాదిరిగానే టైసేన్స్‌లోని పదార్థాలు రోగనిరోధక శక్తి పెంచేందుకూ శరీరంలోని టాక్సిన్లను బయటకు పంపేందుకూ తోడ్పడతాయి. క్యాన్సర్లూ, మతిమరుపూ, హృద్రోగాలు వంటి వాటినీ అడ్డుకుంటాయి. ఒత్తిడినీ తగ్గిస్తాయి. కెఫీన్ ఉండదు కాబట్టి గర్భిణీలూ వీటిని నిశ్చింతగా తాగొచ్చట.

కొన్ని కంపెనీలు ఆయా పండ్లతోపాటు ఇతరత్రా ఔషధమొక్కల్నీ ఆకుల్నీ పువ్వుల్నీ రేకుల్నీ... కూడా కలిపి టైసేన్స్‌ని తయారుచేస్తున్నారు. వీటిని వేడిగా తాగడం ఇష్టంలేనివాళ్లు ముందు వేడినీళ్లలో పొడి లేదా టీబ్యాగ్‌ని వేసి, ఆరాక ఐస్‌క్యూబ్స్ వేసుకుని తాగొచ్చు. వేసవిలో ఇలా తాగడం వల్ల దాహమూ తీరుతుంది. ఎండవేడి నుంచి ఉపశమనమూ కలుగుతుంది. కొన్ని కంపెనీలు అరటిపండు, మామిడి, పుచ్చ, జామ... వంటి పండ్లకి పేషన్, గులాబీ, మందార... వంటి పువ్వుల్నీ గ్రీన్ టీనీ కూడా జోడిస్తున్నాయి. మాక్‌టెయిల్స్ మాదిరిగా క్రాన్‌బెర్రీ-ఆపిల్, దానిమ్మ-పీచ్, బ్లూబెర్రీ- గోజీ- స్ట్రాబెర్రీ...

ఇలా రెండుమూడు రకాల పండ్లను కలిపీ తీసుకొస్తున్నాయి. చివరికి కీరా, గుమ్మడికాయ పొడుల్నీ కూడా కలిపేస్తున్నారంటే- టైసేన్స్ ఏ స్థాయిలో మార్కెట్లోకి వస్తున్నాయో మరెంతగా తాగేస్తున్నారో అర్థం కావడం లేదూ!







# ప్రశాంతతకు నిలయమైన ప్రాంతాల్లో మద్యం షాపులా?

- అనుమతులు లేకుండా బార్ ను ప్రారంభించడం చట్టవిరుద్ధం
- మురళీనగర్ లో బార్ అండ్ రెస్టారెంట్ వద్ద ఐదవ రోజుకి చేరిన నిరసన
- అఖిలపక్షం ధర్నాకు మద్దతు ఇచ్చిన జనసేన రాష్ట్ర డాక్టర్ సెల్ అధ్యక్షులు బొడ్డేపల్లి రఘు



మాధవధార/మురళీనగర్ (విజయభాను న్యూస్) : ప్రశాంతమైన వాతావరణంలో ఉన్న అంతా లో మద్యం షాపులకు అనుమతులు ఇవ్వడం విడ్డూరంగా ఉందని జనసేన పార్టీ రాష్ట్ర డాక్టర్ సెల్ అధ్యక్షుడు బొడ్డేపల్లి రఘు ఆవేదన వ్యక్తం చేశారు. మురళీనగర్ లో ఏర్పాటు చేసిన బార్ అండ్ రెస్టారెంట్ వద్ద గత ఐదు రోజులుగా పెద్ద ఎత్తున రెసిడెంట్స్ సంఘాలు,వివిధ పార్టీలు నేతలు చేస్తున్న ధర్నాకు గురువారం నాడు విశాఖ ఉత్తర నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు విష్ణు కుమార్ రాజు, జనసేన రాష్ట్ర డాక్టర్స్ సెల్ అధ్యక్షులు బొడ్డేపల్లి రఘు,50వ వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్,50వ కార్పొరేటర్ వావిలాపల్లి ప్రసాద్,సిపిఎం నాయకులు బొట్ట ఈశ్వరమ్మ 50వార్డ్ బీజేపి అధ్యక్షులు తమ్మినేని పద్మజ పాల్గొని బార్ వద్ద పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమం చెప్పట్టారు.

ఈ నిరసన కార్యక్రమానికి మద్దతు తెలియజేసిన జనసేన రాష్ట్ర డాక్టర్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ బొడ్డేపల్లి రఘు మాట్లాడుతూ జన నివాసాల మధ్య పూర్తి అనుమతులు లేకుండా బార్ అండ్ రెస్టారెంట్ ను ప్రారంభించడం చట్టవిరుద్ధమని, దీనిపై ఎక్సైజ్ శాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ బార్ కు అనుమతులు ఒక ప్రాంతంలో తీసుకుని వేరే ప్రాంతంలో బారు నిర్వహించడం చట్టవిరుద్ధం అన్నారు. భాజపా మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ రెసిడెంట్స్ ఏరియాల్లో షాపులు ఏర్పాటు పై మండిపడ్డారు.బార్ నిర్వాహకులు వారి నిర్ణయం వెన్నక్కి తీసుకోవాలని లేకుంటే ఉధ్రితి చేస్తామని హెచ్చరించారు. కాలేజీలు, స్కూళ్లకు, ఆఫీసులకు వెళ్లే మెయిన్?రూట్లలో ఏర్పాటైన వైన్ షాపులతోనే ఇబ్బంది పడుతున్నామని చెబుతున్నారు. రెసిడెన్షియల్ ఏరియాలు,బడి, ప్రార్థనా మందిరాల లాంటి ప్రాంతాలకు దూరంలో వైన్ షాపు ఏర్పాటు చేయాలని నిబంధన లేవి పట్టించుకోలేదు అని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో స్థానికులు, పలువురు అఖిలపక్షంనాయకులు, జనసేన యువ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



# వ్యవసాయానికి అగ్రతాంబూలం

- దళారుల పాత్ర లేకుండా చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు
- గత ప్రభుత్వ హయాంలో విత్తనాల కోసం ఎరువుల కోసం రైతులు ఎన్నో ఇబ్బందులు పడేవారు
- రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతుల కష్టాలకు చెక్ పెట్టిన సీఎం జగన్.
- రెండు పంటలకు సాగునీరు


- డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేట రూరల్ (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో వ్యవసాయానికి అగ్రతాంబూలం ఇస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశయానికి రైతులంతా సహకరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సేవలన్నీ ఒకేచోట అందిస్తోన్న వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలను మిగిలిన రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శుక్రవారం నరసన్నపేట మండలం మడపాంలో రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల పాత్ర లేకుండా చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేయడం రైతులకు భరోసాను ఇస్తోందని, వ్యవసాయానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు.గతంలో విత్తనాల కోసం ఎరువుల కోసం చివరకు క్రిమి సంహారక మందులు కొనుగోలు చేయాలన్నా ఎన్నో కష్టనష్టాలు పడే వారిని వాటినన్నింటిని ఒకే చోటికి తీసుకు వచ్చి రైతు భరోసా కేంద్రాల ద్వారా సేవలు సులువుగా అందేలా చేసామన్నారు. అంతేకాకుండా యంత్ర పరికరాలు కూడా అద్దె ప్రాతిపదికపై ఇస్తున్నామని అలాగే రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు కూడా అంద చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సర్పంచ్ రాపర్తి ఎరుకవాడు, ఎంపిటిసి రూవ్వ వాసుదేవరావు, జడ్పిటిసి చింతు అన్నపూర్ణ రామారావు, ఎంపీపీ ఆరంగి మురళీధర్, నరసన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోన్నాన దాలి నాయుడు, పి ఏ సి ఎస్ సుర%శీ%గి నర్సింగరావు, అధ్యక్షులు స్థానిక వంశధార పేపర్ మిల్ ఎండి రాజేంద్ర, రాజాపు అప్పన్న, చీపురు కృష్ణమూర్తి, కోరాడ చంద్రభూషణ్ గుప్త, బి.ఈశ్వరరావు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు మరియు ఎంపీడీవో రవికుమార్, వ్యవసాయ శాఖ అధికారి సునీత తదితరులు పాల్గొన్నారు.

**ఇదీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రెండు పంటలకు సాగునీరు :**

నరసన్నపేట మండలం లుకలాం గ్రామంలో సచివాలయ భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా ఉప ముఖ్య మంత్రి ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తున్న ఘనత ఒక్క జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సభలో ఆయన మాట్లాడుతూ ఎవరెవరికి ఎన్ని సంక్షేమ పథకాలు వచ్చాయో అడిగి తెలుసుకున్నారు. పథకాలు వచ్చినవారంతా సంక్షేమ పథకాలు అందాయని తెలియజేశారు. ఒక్కరు నుంచి కూడా వ్యతిరేకత లేకపోవడంతో 'ఇదీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం' అని కొనియాడారు. ఇప్పటికైనా ఎవరైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందడం లేదని ముందుకు వస్తే తక్షణమే వారికి మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో వ్యవసాయంపై ఆధారపడి జీవించే రైతులకు ఏడాదికి రెండు పంటలకు సాగునీరు అందించేందుకు గాను జలయజ్ఞం కింద ఈ ఏడాది చివరికి అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయడానికి సంకల్పించామన్నారు.



# భారతీయ సంస్కృతి ఎంతో ఉన్నతం

**యుస్-ఇండియా పార్టనర్‌షిప్ కార్యక్రమ అధిపతి ప్రొ. పాట్రిక్**



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్ ): భారతీయ సంస్కృతి, లలిత కళలు, సంప్రదాయాలకు ప్రపంచంలో విశిష్ఠస్థానం ఉందని, భారత్- అమెరికా సంబంధాలకు అవి ఎంతో దోహదపడతాయని యుస్-భారత్ పార్టనర్‌షిప్ కార్యక్రమం అధిపతి, ఒమాహ లోని నెబ్రాస్కా విశ్వవిద్యాలయం అంతర్జాతీయ విద్యావిభాగం డైరక్టర్ ప్రొఫెసర్ పాట్రిక్ మాక్ నమారా పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ ను శుక్రవారం ఆయన సందర్శించారు. గాంధీ మ్యూజియం పరిశీలించిన అనంతరం జరిగిన అధ్యాపకులతో ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. భారత దేశం భిన్న సంస్కృతులకు, కళలకు పుట్టినిల్లు అని ఆయన పేర్కొన్నారు. అమెరికాలోని తమ విశ్వవిద్యాలయం విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయలపై అవగాహన పెంచడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. భారత దేశంలోని ఆద్యాత్మిక కేంధ్రాలు, సంగీతం, భిన్న నృత్యరీతులు మానవ జీవితంపై వాటి ప్రభావాన్ని తమ విద్యార్థులకు పరిచయం చేయాలన్న ఉద్దేశ్యంతో గాంధీయన్ స్టడీస్‌లో యోగ, సంగీతం, నృత్య శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అధ్యాపకులతో ఆయన సమావేశం అయ్యారు. విశాఖ చారిత్రక నేపద్యం, సందర్శనీయ ప్రాంతాలను అడిగి తెలుసుకున్నారు. గీతం సామాజిక శాస్త్ర విభాగం అధిపతి ఎస్. శశికళ గాంధీ మార్గం, భారతీయత గూర్చి వివరించగా మల్యద కొండపాటి భారతీయ సంస్కృతిలో దేవాలయాలకు గల ప్రాధాన్యత, వివిధ నృత్య రీతులను వివరించారు. అనితా ఉన్నికృష్ణన్ కేరళకు చెందిన నృత్య రీతి మోహినీ అట్టం నాట్య భంగిమలను ప్రదర్శించారు. ఆంగ్ల భాషా విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ సుష్మారాజ్ కార్యక్రమ సంధానకర్తగా వ్యవహరించారు. తమ విశ్వవిద్యాలయం నుంచి విద్యార్థి బృందాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సందర్శనకు తీసుకురావడానికి ఆసక్తితో ఉన్నట్లు ప్రొఫెసర్ పాట్రిక్ తెలిపారు. భారతీయ విద్యార్థులతో మమేకం అయి పరస్పర అవగాహనకు వీలుగా కార్యక్రమాన్ని రూపొందించాల్సిందిగా విశ్వవిద్యాలయం అధికారులను కోరారు.

# ఆలయ పునఃనిర్మాణం కొరకు విజ్ఞప్తి

- దేవాదాయ శాఖ మంత్రికి వినతి పత్రం అందజేసిన కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పద్మావతి



అమరావతి (విజయభాను న్యూస్) : శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గం కవిటి మండలం బొరివంక గ్రామ పంచాయితీ లో వెలసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం పునఃనిర్మాణం కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక సహాయం క్రింద సీజీఏఫ్ నిధుల నుంచి కోటి రూపాయలు మంజూరు చేయవలసిందిగా బొరివంక గ్రామ సర్పంచ్ బెందాళం శ్రీరామ్ ప్రసాద్ , ఎంపీటీసీ సతీష్,గ్రామ ప్రజల అభ్యర్థనను ధ్రువపరుస్తూ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఇచ్చిన విన్నపాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ కు అందజేసి తక్షణమే నిధులు మంజూరు చేయవలసిందిగా కోరిన ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బెందాళం పద్మావతి. దీనికి రాష్ట్ర మంత్రివర్యులు సానుకూలంగా స్పందిస్తూ తగు చర్యల నిమిత్తం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ వారికి సిఫార్సు చేయడం జరిగింది.

## ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిసేలా

# ప్రసారం చేయండి

- సోషల్ మీడియా ప్రతినిధులకు విజయసాయి రెడ్డి పిలుపు
- ఎంపీ విజయ సాయిరెడ్డితో భేటీ అయిన సోషల్ మీడియా ప్రతినిధి సూర్యనారాయణ



అమరావతి (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నటువంటి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిసేలా ప్రచారం చేయాలని విజయసాయిరెడ్డి అన్నారు ఈ మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త మరియు

నెడ్ క్యాప్ చైర్మెన్ కే.కే.రాజు తో కలిసి విజయవాడ తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం విశాఖ ఉత్తర నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ సూర్యనారాయణ విజయ సాయి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా విజయ సాయి రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకలు అర్హులైన ప్రతి ఒక్కరికి ఏ విధంగా అమలు చేస్తున్నారో ప్రజలకు తెలిసే విధముగా సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయాలని సాయి రెడ్డి సూచించారని సూర్యనారాయణ అన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com